

KADILIMCHE VAARTHA Telugu daily
కదిలించే
వార్త
తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

సంపుటి : 10 | సంచిక : 252 | శుక్రవారం 29 మే 2026 | పేజీలు 8 | వెల : 05

# సీఎం అంటే కామన్ మ్యాన్



- గొడ్డలి పార్టీ నెవర్ ఎగైన్
- ఎన్డీయే ఎగైన్ అండ్ ఎగైన్: చంద్రబాబు
- శాశ్వతంగా పార్టీని మోసింది, మోస్తోంది, మోయబోయేది కార్యకర్తలే
- ఈ మహానాడు సరికొత్త చరిత్ర సృష్టించిందన్న చంద్రబాబు
- "సంక్షేమం, అభివృద్ధితో పాటు సంపద సృష్టించాలి
- ఆదాయం పెంచుకోకపోతే మనం నిలబడే పరిస్థితి లేదు

మంగళగిరి

ప్రభుత్వం అనేక అసాధ్యాలను సుసాధ్యం చేసి చూపిందని టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ఎన్డీయే సర్కార్ చేసిన పనుల్ని కేడర్ ప్రజల ఇళ్లకు వెళ్లి వివరించాలని సూచిం చారు. ప్రజల అవసరాలు గుర్తించి సాయం చేయాలన్నారు. అర్హుల కు పథకాలు అందేలా చూడాలని వెల్లడించారు. అధికారులతో కలిసి నియోజకవర్గాల్లో పర్యటించాలని ఆదేశించారు. మంగళగిరిలో రెండో రోజు నిర్వహించిన మహానాడులో ఆయన పాల్గొని మాట్లాడారు. పబ్లిక్‌తో కనెక్ట్ చాలా ముఖ్యమని చంద్రబాబు స్పష్టం చేశారు. ఏ స్థాయి వాళ్లు అయినా క్యారెక్టర్ ముఖ్యమని చిన్న మరక కూడా అంటకూడదని ఆదేశించారు. ఎవరూ వేలెత్తి చూపని విధంగా కార్యకర్తలు, నాయకులు ఉండాలని -

మిగతా3లో

ADR Association for Democratic Reforms

## 52శాతం తగ్గిన ప్రాంతీయ పార్టీల ఆదాయం

- ఇన్‌కమ్‌లో ఎబ్బా టాప్, టీఎంసీ సెకండ్
- 2024-25 ఆర్థిక సంవత్సరంలో భారీగా తగ్గిన ప్రాంతీయ పార్టీల ఆదాయం
- అంతకుముందు ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 52 శాతం తగ్గుదల
- ప్రాంతీయ పార్టీల ఇన్‌కమ్‌లో తెలుగుదేశం ఫస్ట్ ప్లేస్

## జెన్‌జీ ఆశించే విధంగా సంస్కరణలు

ఇగోలు లేకుండా చర్చకు టీడీపీ అందరి వేదిక: లోకేశ్

సంస్కరణలపై ఇగోలు లేకుండా చర్చకు తెలుగుదేశం పార్టీ అందరి వేదిక

మీడియాతో మంత్రి నారా లోకేశ్ ఇష్టాగోష్టి

మంగళగిరి



రాజకీయాలైనా, ప్రభుత్వమైనా సంస్కరణలకు తెలుగుదేశం నాంది అని మంత్రి నారా లోకేశ్ వ్యాఖ్యానించారు. 'కార్యకర్తే అధినేతతో పాటు నా తెలుగుదేశం - నా బాధ్యత నినాదాన్ని బలంగా తీసుకెళ్తామని' వెల్లడించారు. జెన్ జీ పార్టీ నుంచి ఏం ఆశిస్తుందో అందుకు తగ్గట్టుగా సంస్కరణలు నిరంతరం ఉంటాయని స్పష్టం చేశారు. రాజకీయాల్లో సంస్కరణలనేవి నిరంతర ప్రక్రియన్నారు.

- మిగతా3లో

## ఏపీలో 457 కి.మీ. హైస్పీడ్ రోడ్ కారిడార్



- మారనున్న ఏజెన్సీ ప్రాంతాల ముఖచిత్రం
- కోల్‌కతా-చెన్నై హైవేకు ప్రత్యామ్నాయంగా ఖరగ్‌పూర్-అమరావతి మార్గం నిర్మాణం
- మోర్త్ సూచించిన 3 ఎలైన్‌మెంట్లలో 'ఏజెన్సీ' మార్గానికే రాష్ట్రం మొగ్గు
- మొత్తం 1,107 కి.మీ.లలో ఏపీలో 457 కి.మీ.

## దీనిని రాజకీయం చేయవద్దని విజ్ఞప్తి



- సీబీఎస్ఓఎస్ఎం వివాదంపై స్పందించిన ప్రధాన్
- ఎలాంటి అవకతవకలు జరిగినా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటానన్న ధర్మేంద్ర ప్రధాన్
- వైఫల్యాలకు తాను బాధ్యత వహిస్తానని వ్యాఖ్య
- విద్యార్థులపై ఒత్తిడి పెంచేలా ప్రకటనలు చేయొద్దని విజ్ఞప్తి



## ఎన్టీఆర్ లేకుంటే కేసీఆర్ నాయకులు అయ్యేవారా?

- విగ్రహ ఆవిష్కరణలో రేవంత్ రెడ్డి
- ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ఎన్టీఆర్ స్ఫూర్తితో పరిపాలన చేస్తున్నామన్న రేవంత్ రెడ్డి
- ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి భారీగా వచ్చిన అభిమానులు

# సంక్షేమ పథకాలపై యూనిఫైడ్ కార్డు

- ఆధార్ తరహాలో యూనిక్ ఐడెంటిటీ నంబర్
- సీఎం కీలక సూచనలు
- పౌరుల సమగ్ర సంక్షేమ పథకాలపై యూనిఫైడ్ కార్డు రూపొందించాలన్న సీఎం
- ఎంత లబ్ది జరుగుతుందో తెలిసేలా కార్డులు ఉండాలని సూచన
- అన్ని శాఖల నుంచి లబ్దిదారుల డేటా సేకరణకు ప్రత్యేక డ్రైవ్
- ఆధార్ తరహాలో నంబర్ ఇచ్చే అంశాన్ని పరిశీలించాలన్న రేవంత్



హైదరాబాద్

పౌరుల సమగ్ర సంక్షేమ పథకాలపై యూనిఫైడ్ కార్డు రూపొందించాలని అధికారులకు సీఎం రేవంత్?రెడ్డి సూచించారు. ఎవరికి ఎంత లబ్ది జరుగుతుందో తెలిసేలా ఈ కార్డులు ఉండాలన్నారు. అన్ని శాఖల నుంచి లబ్ధిదారుల డేటా సేకరణకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఆధార్ తరహాలో యూనిక్ ఐడెంటిటీ నంబర్ ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని రేవంత్?రెడ్డి సూచించారు. కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల వివరాలనూ సేకరించాలన్నారు. రాష్ట్రంలోని ప్రతి పౌరుడికి అందుతున్న సంక్షేమ పథకాల వివరాలన్నీ ఒకే కార్డులో అందుబాటులో ఉండేలా 'సమగ్ర సంక్షేమ కార్డు'ను రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఏ పౌరుడికి ఏ శాఖ ద్వారా, ఏ పథకం కింద, ఎంత మేర లబ్ధి చేకూరుతోందో ఈ కార్డు ద్వారా స్పష్టంగా తెలిసేలా ఉండాలన్నారు. తక్షణమే అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని, అన్ని శాఖల నుంచి లబ్ధిదారుల డేటాను సేకరించేందుకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని ఆదేశించారు. సమగ్ర సంక్షేమ కార్డు ద్వారా రాష్ట్రంలోని ప్రతి పౌరుడి పూర్తి సంక్షేమ ప్రొఫైల్ ఒకే చోట

- మిగతా3లో



## ఢిల్లీకి సిద్ధరామయ్య, డీకే శివకుమార్

- ఆ విషయంపై అధిష్ఠానంతో చర్చలు!
- కొత్త శాసనసభాపక్ష నేత ఎంపిక, మంత్రివర్గ కూర్పుపై సిద్ధరామయ్య, డీకే శివకుమార్ అధిష్ఠానంతో చర్చ




## నీట్ రీటెస్ట్‌పై కేంద్రం కీలక నిర్ణయం

- ప్రధాని కార్యాలయం పర్యవేక్షణలో ఎగ్జామ్?!
- రీటెస్ట్ ప్రక్రియను ప్రధానమంత్రి కార్యాలయం నిశితంగా పరిశీలిస్తున్నట్లు జాతీయ మీడియా కథనాలు



## తెలంగాణలో రాబోయేది బిజెపి డబుల్ ఇంజన్ సర్కారే

- ప్రశిక్షణ తరగతుల్లో ఎన్. రాంచందర్ రావు ధీమా
- దేశవ్యాప్తంగా యూనిఫామ్ సివిల్ కోడ్ అమలు దిశగా అడుగులు.. స్వాగతించిన ముస్లిం మహిళలు.
- ఓట్ల రాజకీయం కోసమే 'ఎస్ఐఆర్'పై కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ పార్టీల దుష్ప్రచారం.
- రైతుల పక్షాన నిలబడేది బిజెపినే.. ధాన్యం చివరి గింజ కొనేవరకు పోరాటం ఆగేది లేదు.

# ఎన్టీఆర్ లేకుంటే కేసీఆర్ నాయకులు అయ్యేవారా?



హైదరాబాద్‌లోని అమీర్‌పేట మైత్రీవనం సర్కిల్‌లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం ఎన్టీఆర్ విగ్రహాన్ని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఎన్టీఆర్ జయంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి అభిమానులు భారీగా వచ్చారు. పురుషులతో సమానంగా మహిళలకు ఓటు : భారతదేశం గర్వించదగిన గొప్ప నేత ఎన్టీఆర్ అని సీఎం రేవంత్ రెడ్డి కొనియాడారు. తెలుగుజాతికి స్ఫూర్తి నింపిన వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు. దేశ చరిత్ర నుంచి స్ఫూర్తి పొందాలంటే ముగ్గురు జాతిరత్నాలను స్మరించుకోవాలని రేవంత్? అన్నారు. అంబేద్కర్, ఇందిరాగాంధీ, ఎన్టీఆర్ భారతదేశ జాతిరత్నాలంటూ కొనియాడారు. సామాన్యుడికి ఓటు హక్కు ఇచ్చిన అంబేద్కర్‌ను స్మరించుకోవాలి, పురుషులతో సమానంగా మహిళలకు ఓటు హక్కు కల్పించారని తెలిపారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో పరిపాలన చేస్తున్నాం : ఇందిరాగాంధీ ఉక్కు మహిళ అని అన్నారు. ప్రపంచదేశాల ముందు దేశాన్ని తలెత్తుకునేలా ఇందిరాగాంధీ చేశారని సీఎం అన్నారు. నీతి, నిజాయతీ, ఉక్కుసంకల్పం కలిగిన వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు. హైదరాబాద్‌లో ఎన్టీఆర్ విగ్రహం ఎలా పెడతారని కొందరు ప్రశ్నిస్తున్నారన్న సీఎం, కులాలు, మతాలు, భాషలకు అతీతంగా గర్వించదగిన నేత ఎన్టీఆర్ అని రేవంత్?రెడ్డి అన్నారు. ఇందిరాగాంధీ, ఎన్టీఆర్ స్ఫూర్తితో పరిపాలన చేస్తున్నామని, ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ తనకు జీవితకాలం గుర్తుంటుందంటూ సంతోషం వ్యక్తం చేశారు. ఇందిరాగాంధీ భారత్‌ను ప్రపంచ దేశాల ముందు తలెత్తుకునేలా చేశారని కొనియాడారు. భూసంస్కరణలతో పేదలకు ఎంతో లబ్ధి చేకూర్చారని, తెలుగుజాతిలో స్ఫూర్తి నింపిన నేత ఎన్టీఆర్ అని బడుగు, బలహీనవర్గాల కోసం ఎన్నో కార్యక్రమాలు అమలు చేశారని వివరించారు.

"కాంగ్రెస్ ముఖ్యమంత్రి, పీసీసీ చీఫ్ ఎన్టీఆర్ విగ్రహాన్ని ఎలా ఆవిష్కరిస్తారని కొందరు ప్రశ్నిస్తున్నారు. కులమతాలు, ప్రాంతాలు, భాషలకు అతీతంగా దేశం గర్వించదగిన నాయకుడు ఎన్టీఆర్. అందుకే ఆయన విగ్రహాన్ని హైదరాబాద్ నగర నడిబొడ్డులో ఆవిష్కరించుకున్నాం. నాకు జీవితకాలం గుర్తుండిపోయే మధుర జ్ఞాపకం. ఈ విషయంలో ఎవరు ఎలాంటి విమర్శలు చేసినా భయపడను" – రేవంత్ రెడ్డి, సీఎం

కేసీఆర్‌కు రాజకీయ భిక్ష పెట్టింది ఎవరు? : ఆనాడు ఇందిరాగాంధీ తెలంగాణ ప్రాంతం నుంచి మర్రి చెన్నారెడ్డి, పీవీ నరసింహారావు, వెంకటస్వామిలాంటి నేతలను అందించారని, ఎన్టీఆర్ తెలంగాణ ప్రాంతానికి తుమ్మల నాగేశ్వరరావు, కడియం శ్రీహరి, మండవ వెంకటేశ్వరరావు, దేవేందర్‌గౌడ్, మోత్కుపల్లి లాంటి నేతలను అందించారని సీఎం గుర్తు చేశారు. మాజీ సీఎం కేసీఆర్‌కు రాజకీయ భిక్ష పెట్టింది ఎవరు? ప్రశ్నించారు. ఎన్టీఆర్ నీడన బతికిన మీరు ఆయన్ను తక్కువ చేసి మాట్లాడటం సమంజసమా? ఎన్టీఆర్ లేకుండానే నాయకులయ్యారా? నిలదీశారు. ఎన్టీఆర్ ఆశీర్వాదంతోనే పాలితులుగా ఉన్న ఎంతో మంది పాలకులయ్యారని అన్నారు. గ్రామాల్లో పటేల్ పట్వారీ వ్యవస్థను ఎన్టీఆర్ రద్దు చేసి పేదలకు విముక్తి కల్పించారని, ఆయన పేరు పెట్టుకున్న కొందరు నకిలీలు కూడా రాజకీయాల్లో ఉన్నారని పేర్కొన్నారు.

"వ్యవసాయాన్ని పండుగ చేయటమే లక్ష్యంగా పరిపాలన చేస్తున్నాం. స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు ఇవ్వాలనే రాజీవ్‌గాంధీ నిర్ణయాన్ని ఎన్టీఆర్ అమలు చేశారు. వచ్చే ఎన్నికల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ఇస్తాం. ఇందిరమ్మ ఇళ్లలో ఉన్న నిరుపేదలకు టికెట్లు ఇచ్చి ఎమ్మెల్యేలను చేశాం. ఎన్టీఆర్ స్ఫూర్తితోనే ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు చీరలు పంపిణీ చేస్తున్నాం" – రేవంత్ రెడ్డి, సీఎం

ప్రాంతానికో, వర్గానికో పరిమితం చేయడం సరికాదు : టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్? మాట్లాడుతూ, ఎన్టీఆర్ విగ్రహం ఏర్పాటు చేస్తామని మాట ఇచ్చామని, నిలబెట్టుకున్నామని తెలిపారు. మాట ఇస్తే కాంగ్రెస్ నిలబెట్టుకుందనడానికి ఇదే నిదర్శనని వెల్లడించారు. ఎన్టీఆర్‌ను ఒక ప్రాంతానికో, వర్గానికో పరిమితం చేయడం సరికాదని సూచించారు. పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. ఇందిరాగాంధీ, ఎన్టీఆర్ పాలన మాదిరే రేవంత్‌రెడ్డి పరిపాలిస్తున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి నేతృత్వంలో పేదలకు సంక్షేమ కార్యక్రమాలు అందుతున్నాయని తెలిపారు. తెలుగువాడి గుండెల్లో నిలబడిన వ్యక్తి ఎన్టీఆర్? : జాతి గర్వించదగిన వ్యక్తి ఎన్టీఆర్ అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కొనియాడారు. ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనేది జూబ్లీహిల్స్ ప్రజల కోరిక అని అన్నారు. తెలుగువాడి గుండెల్లో చిరస్థాయిగా నిలబడిన వ్యక్తి ఎన్టీఆర్ అని, రేవంత్ రెడ్డి ప్రజారంజక పాలన కొనసాగిస్తున్నారని తెలిపారు. పేదలకు సంక్షేమ కార్యక్రమాలు అందుతున్నాయని తెలిపారు. తెలుగువాడి గుండెల్లో నిలబడిన వ్యక్తి ఎన్టీఆర్? : జాతి గర్వించదగిన వ్యక్తి ఎన్టీఆర్ అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కొనియాడారు. ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనేది జూబ్లీహిల్స్ ప్రజల కోరిక అని అన్నారు. తెలుగువాడి గుండెల్లో చిరస్థాయిగా నిలబడిన వ్యక్తి ఎన్టీఆర్ అని, రేవంత్ రెడ్డి ప్రజారంజక పాలన కొనసాగిస్తున్నారని తెలిపారు.

# సీఎం అంటే కామన్ మ్యాన్

-మొదటిపేజీ తరువాయి

తేల్చిచెప్పారు. ప్రజా జీవితంలో ఉండే అందరం ఒపిగ్గా ఉండాలన్నారు. స్థానిక ఎన్నికల్లో మనమంతా కలిసి సత్తా చాటాలని చెప్పారు. ప్రతి ఎన్నికల్లో గెలవాలని సూచించారు. 2029 ఎన్నికలకు ఇప్పటి నుంచే సిద్ధం కావాలని ఆదేశాలిచ్చారు. ఎన్డీయే భాగస్వామ్య పార్టీలు, నేతలు, శ్రేణులతో సమన్వయంతో పాటు సఖ్యతతో మెలగాలని సూచించారు. 'గొడ్డలి పార్టీ నెవర్ ఎగైన్, ఎన్డీయే ఎగైన్ అండ్ ఎగైన్' అనే నినాదమే మనది కావాలని చంద్రబాబు వ్యాఖ్యానించారు. తెలుగుదేశం పార్టీ ఓ ట్రెండ్ సెట్టర్ అని చంద్రబాబు వ్యాఖ్యానించారు. రికార్డులు సృష్టించాలన్నా, బద్ధలు కొట్టాలన్నా, తిరిగి రాయాలన్నా అది టీడీపీకే సాధ్యమన్నారు. వర్చువల్ మహానాడు అదరగొట్టిందని ఇది సరికొత్త అనుభవమని చెప్పారు. వర్చువల్?గా 16.75 లక్షల మంది ఇందులో పాల్గొనటం చరిత్రన్నారు. ప్రపంచంలోనే హైబ్రీడ్ కాన్ఫరెన్స్ ఎలా పెట్టాలో మహానాడు చూపిందని పేర్కొన్నారు. ఇదో పెద్ద ప్రయోగమని 1875 క్లస్టర్లు, 12 దేశాల ప్రజలు ఆన్‌లైన్‌లోకి వచ్చారని తెలిపారు. కార్యకర్తే అధినేత అనేది ఇందులో అడుగడుగునా ప్రతిబింబించిందని చెప్పారు. ఈ మహానాడు తనకు ఓ నూతన స్ఫూర్తిని ఇచ్చిందని, కొండనైనా ఢీకొనే శక్తి ఇచ్చినట్లు చంద్రబాబు వివరించారు. ఆకాశమే హద్దుగా కార్యకర్తలు ఎదిగే పరిస్థితి : కష్టపడే కార్యకర్తలు తెలుగుదేశంలో ఆకాశమే హద్దుగా ఎదుగుతారనటానికి రామ్మోహన్ నాయుడు, అనిత లాంటి వారు ఉదాహరణని చంద్రబాబు పేర్కొన్నారు. రామ్మోహన్ నాయుడు బాగా చదువుకున్నారని, రాజకీయాలు కూడా బాగా చేస్తున్నారని అభినందించారు. ఆయన మూడోసారి ఎంపీ అయ్యారని, నాలుగోసారి కూడా ఎంపీ అవుతారని జోస్యం చెప్పారు. అనిత టీచర్ నుంచి హోంమంత్రి వరకు అంచెలంచెలుగా ఎదిగారని తెలిపారు. "ఆకాశమే హద్దుగా కార్యకర్తలు ఎదిగే పరిస్థితి వస్తుంది. యువ నాయకులు ఒకరికొకరు పోటీ పడుతున్నారు. మిమ్మల్ని చూసిన తర్వాత నేను కూడా పోటీ పడాల్సి వస్తుంది. ప్రతి మహానాడులో తీర్మానాలపై జోక్యం చేసుకునేవాడిని. కానీ ఈసారి ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలని మాత్రమే తీర్మానం చేశాను. ప్రతి తీర్మానంపై 23 నెలల పాలనను విశ్లేషించారు. పార్టీ ఏం సాధించింది? భవిష్యత్?లో ఏం సాధిస్తుందని? చెప్పారు.

'శాశ్వతంగా పార్టీని మోసింది, మోస్తోంది, మోయబోయేది కార్యకర్తలే. నాయకులు తోక జాడిస్తే అదే చివరి రోజు. తెలుగుదేశం శ్రేణుల బీమా కోసం రూ.150 కోట్లు ఖర్చు చేశాం. 35 ఏళ్ల క్రితం ఫ్యామిలీ బిజినెస్ పెట్టించాను. నా వద్ద నుంచి ఏమీ ఆశించరు. నాపై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని శాశ్వతంగా నిలబెట్టుకోవాల్సి ఉంది. విజయాలకు కారణమైన టీడీపీ కుటుంబానికి శాశ్వతంగా రుణపడి ఉన్నా. మై హెల్త్ యాప్ ద్వారా టీడీపీ కుటుంబసభ్యులను ఆదుకుంటాం. కేడర్?ను నీతి, నిజాయితీగా పైకి తీసుకొచ్చే బాధ్యత తీసుకుంటా. ఎథికల్, ఎకనమిక్, ఎంపవర్‌మెంట్ సాధించడం నా కోరిక' అని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

### రాష్ట్రాభివృద్ధికి ప్రధాని సహకరిస్తున్నారు

ఆనాడు హైదరాబాద్‌ను అభివృద్ధి చేశామని చంద్రబాబు గుర్తుచేశారు. విభజన తర్వాత తెలంగాణకు హైదరాబాద్ వెళ్లినా బాధపడలేదన్నారు. రెండు ప్రాంతాలకు సమన్యాయం చేయాలని ఆరోజు కోరినట్లు చెప్పారు. 2014 నుంచి 2019 వరకు రాత్రింబవళ్లు కష్టపడి పనిచేశామని తెలిపారు. పార్టీ, నాయకుడిపై నమ్మకంతో అమరావతి కోసం రైతులు భూములిచ్చారని వివరించారు. రాష్ట్రంలో అభివృద్ధి పనులకు ప్రధాని మోదీ సహకరిస్తున్నట్లు పేర్కొన్నారు. వెంటిలేటర్‌పై ఉన్న ఆర్థిక వ్యవస్థను, కేంద్ర ఆర్థిక సాయంతో ఆక్సిజన్ అందించామని గుర్తుచేశారు.

"సంక్షేమం, అభివృద్ధితో పాటు సంపద సృష్టించాలి. ఆదాయం పెంచుకోకపోతే మనం నిలబడే పరిస్థితి లేదు. పాలనా యంత్రాంగాన్ని ప్రక్షాళన చేసి పకడ్బందీగా నడిపిస్తున్నాం. సీఎం అంటే కామన్ మ్యాన్. కామన్ మ్యాన్‌కు అందుబాటులో ఉంటే పేదలకు మేలు. 23 నెలల్లోనే రూ.23 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించాం. చెప్పిన దానికంటే ఎక్కువ ఉద్యోగాలు 23 నెలల్లోనే కల్పించాం. విజన్ డాక్యుమెంట్ తయారు చేశాం. 2047 నాటికి ఏపీ నంబర్‌వన్‌గా ఉండాలి. అలాగే ప్రపంచంలో తెలుగుజాతి అగ్రస్థానంలో ఉండాలి. 10 సూత్రాలతో ప్రణాళిక, విజన్ 2047 లక్ష్యంగా ముందుకెళ్తున్నాం." – చంద్రబాబు, టీడీపీ అధినేత

'ఏటా లక్ష్యాలు నిర్దేశించుకుని 2047 నాటికి జీఎస్‌డీపీ 308 లక్షలు ఉండాలి. 2047 నాటికి తలసరి ఆదాయం రూ.50 లక్షలు కావాల్సి ఉంది. ప్రతి నాలుగైదేళ్లకు తలసరి ఆదాయం రెట్టింపు కావాలి. అభివృద్ధి చేసి సంక్షేమాన్ని ఇవ్వాలనేది టీడీపీ ఆలోచన. ప్రతి ఒక్కరికీ మెరుగైన జీవన ప్రమాణాలు ఇవ్వడం తెలుగుదేశం సిద్ధాంతం. 36 రోజుల్లో ఐదో తరం ఫైటర్ జెట్ పుట్టపర్తికి తీసుకొచ్చాం. యువతకు ఉద్యోగాలు ఇవ్వడానికి నిబద్ధతతో పని చేస్తామని యువతకు హామీ ఇచ్చాం. ఏ ఆలోచన చేసినా, పాలసీ చేసినా యువత భవిష్యత్ కోసమే. డీఎస్సీ ద్వారా 16 వేల ఉద్యోగాలు కల్పిస్తే ఏడాది తర్వాత ఆరోపణలు చేస్తున్నారు. కోర్టుల్లో వేసిన కేసులను ఎదుర్కొని మెగా డీఎస్సీతో పాటు కానిస్టేబుళ్ల ఉద్యోగాలను కూడా ఇచ్చాం. తప్పు చేస్తే తాట తీస్తాను. తప్పు చేయకపోతే ఎవరూ ఏమీ చేయలేరు. తప్పుడు ప్రచారాలతో యువతలో అపోహలు సృష్టిస్తే ఊరుకునేది లేదని' చంద్రబాబు హెచ్చరించారు. "36 ప్రాజెక్టుల ప్రారంభ తేదీలు ఖరారయ్యాయి. ఇందుకోసం రూ.40 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. శ్రీకాకుళం నుంచి చిత్తూరు వరకు ప్రాజెక్టులు పూర్తి చేస్తాం. పోలవరం నుంచి వంశధార వరకు నదుల అనుసంధానం చేస్తాం. ఈసారి 15 శాతం తక్కువ వర్షపాతం దృష్ట్యా సమర్థంగా ముందుకెళ్లాలి. అమరావతి–ఖరగ్‌పూర్ వరకు 457 కిలోమీటర్ల మేర కొత్త రోడ్లు వస్తున్నాయి. మరో రెండు నెలల్లో భోగాపురం విమానాశ్రయం ప్రారంభిస్తాం. గుంతలు లేని రోడ్లు తీర్చిదిద్ది నిర్వహించే బాధ్యత తీసుకుంటాం. కుసుమ్ పథకం కింద పొలం వద్ద రైతులు సోలార్ పంపుసెట్లు పెట్టుకోవాలి. టీడీపీ నేతల ఇళ్లపై సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేసుకొని ఆదర్శంగా నిలవాలి." టీడీపీలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు : మహిళల కోసం, యువత కోసం, బీసీ వర్గాల కోసం తెలుగుదేశం పార్టీ పనిచేస్తోందని చంద్రబాబు స్పష్టం చేశారు. ఆ వర్గాలను ఆర్థికంగా ముందుకు తేవటమే లక్ష్యంగా పని చేస్తున్నట్లు చెప్పారు. అలాగే దేశంలోనే మొదటిసారి అతివలకు రాజకీయ రిజర్వేషన్ కల్పించే పార్టీగా టీడీపీ నిలిచిందని తెలిపారు. లోకేశ్? ప్రతిపాదించినట్టుగా తెలుగుదేశం పార్టీలో 33 శాతం రిజర్వేషన్లు మహిళలకు కల్పిస్తామని హామీ ఇచ్చారు. అలాగే మహిళలకు రిజర్వేషన్ కల్పించేలా కేంద్రంపై కూడా ఒత్తిడి తీసుకొస్తామని చంద్రబాబు పేర్కొన్నారు.

'వైఎస్సార్సీపీకి గంజాయి, బ్లేడ్ బ్యాచ్ వంటి అనుబంధ విభాగాలున్నాయి. ఆ పార్టీ సోషల్ మీడియా సైకోలు, పేటీఎం, కిరాయి హంతక బ్యాచ్‌లున్నాయి. హిందూ దేవాలయాలపై దాడులకు వైఎస్సార్సీపీకి మరో విభాగం ఉంది. ఆలయాలపై దాడులు చేసినా? అప్రతిష్ఠ పాలు చేసినా? ఎవరినీ వదిలిపెట్టం. గొడ్డలి పార్టీతో జాగ్రత్తగా ఉండకపోతే మీకు కూడా గొడ్డలి వేటే' అని చంద్రబాబు వ్యాఖ్యానించారు.

ఏపీలో తయారు చేసే ఉత్పత్తుల్లో నాణ్యత పెరగాలని చంద్రబాబు చెప్పారు. అలాగే వన్ డిస్ట్రిక్ట్ – వన్ ప్రొడక్ట్ నినాదంతో ముందుకెళ్తామన్నారు. చిన్న పిల్లలకు వచ్చిన ఆలోచనలను

## ఏపీలో 457 కి.మీ. హైస్పీడ్ రోడ్ కారిడార్

సరకు రవాణా వేగంగా సాగేలా పశ్చిమ బెంగాల్‌లో ఖరగ్‌పూర్ నుంచి ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి వరకు నిర్మించతలపెట్టిన హైస్పీడ్ రోడ్ కారిడార్ మన రాష్ట్రంలోని ఏజెన్సీ ప్రాంతాల మీదుగా వెళ్లనుంది. కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ (మోర్త్) మొత్తం మూడు ఆప్షన్లను సూచించింది. అందులో ఏజెన్సీ ప్రాంతాన్ని ఎక్కువగా కవర్‌చేసేలా ఉన్న ఎలైన్‌మెంట్‌కు కూటమి ప్రభుత్వం ప్రాథమికంగా అంగీకారం తెలిపింది. ఈ 4 వరుసల కారిడార్‌కు ఆనుకొని అనేక ప్రాంతాలు అభివృద్ధి చెందేందుకు అవకాశం ఉంది. అందుకే రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. ఎన్‌హెచ్–516కి సమాంతరంగా.. మోర్త్ సూచించిన ఆప్షన్ 1: కోల్‌కతా–చెన్నై మధ్య ప్రస్తుతమున్న ఎన్‌హెచ్–16లో ఖరగ్‌పూర్ నుంచి విజయవాడ సమీపంలో అమరావతి ఔటర్ రింగ్‌రోడ్ వరకు హైవేను హైస్పీడ్ కారిడార్‌గా మార్చేలా సూచించారు. ఆప్షన్ 2: ఇందులో పశ్చిమబెంగాల్, ఒడిశాలలోని బహరగోరా, ఝార్ఖండ్, భంజనగర్, కామాఖ్యనగర్, పద్మాపూర్ మీదుగా రాష్ట్రంలోకి ప్రవేశించి పార్వతీపురం, కురుపాం, సాలూరు, పాడేరు, చింతపల్లి, గోకవరం, మక్కువ, అరకు, కన్నాపురం, కామవరపుకోట, ద్వారకా తిరుమల, జంగారెడ్డిగూడెం, దేవరపల్లి, నూజివీడు మీదుగా ఆగిరిపల్లి సమీపంలో అమరావతి ఔటర్ రింగ్ రోడ్‌లో కలుస్తుంది. ఆప్షన్ 3: ఖరగ్‌పూర్ నుంచి పశ్చిమబెంగాల్, ఝార్ఖండ్, ఒడిశా మీదుగా వచ్చి ఏపీ సరిహద్దులో కుంట మీదుగా చింతూరు, చింతలపూడి, కుకునూరు, విస్సన్నపేట మీదుగా మైలవరం సమీపంలో అమరావతి ఔటర్ రింగ్ రోడ్‌ను కలిసేలా ప్రతిపాదించారు.

ఇందులో రెండో ఆప్షన్ ఎలైన్‌మెంట్‌కు రాష్ట్రప్రభుత్వం సమ్మతి తెలిపింది. ఇది విజయనగరం–రాజమహేంద్రవరం మధ్య ఏజెన్సీ ప్రాంతాల మీదుగా విస్తరణ పనులు జరుగుతున్న 'ఎన్‌హెచ్–516ఇ'కి అనేక చోట్ల సమాంతరంగా వెళ్తుంది.

ప్రాజెక్ట్‌కు రూ.75,629 కోట్లు అవుతుందని అంచనా : రాష్ట్ర ప్రభుత్వం సమ్మతి తెలిపిన మార్గం మొత్తం 1,107 కి.మీ. (పశ్చిమబెంగాల్‌లో 65 కి.మీ., ఝార్ఖండ్– 63, ఒడిశా– 522, ఏపీలో 457 కి.మీ.). ఇందులో 1,057 కి.మీ. గ్రీన్‌ఫీల్డ్ కారిడార్ ఉంది. అలాగే ఆంధ్రప్రేదశ్?లో అల్లూరి సీతారామరాజు జిల్లాలో 202 కి.మీ., పార్వతీపురం మన్యం జిల్లాలో 116 కి.మీ., ఏలూరు జిల్లాలో 111 కి.మీ., తూర్పుగోదావరి జిల్లాలో 28, మేరకు ఉంటుంది. ఈ కారిడార్ ప్రస్తుతమున్న కోల్‌కతా–చెన్నై హైవేకు గరిష్ఠంగా 120 కి.మీ., కనిష్ఠంగా 20 కి.మీ., దూరం నుంచి వెళ్లనుంది. అలాగే గంటకు 100 నుంచి 120 కి.మీ. వేగంతో వాహనాలు వెళ్లేలా దీన్ని నిర్మించాలని అధికారులు భావిస్తున్నారు. ప్రాజెక్ట్‌కు రూ.75,629 కోట్లు అవుతుందని అంచనా ఉంది.

## సంక్షేమ పథకాలపై యూనిఫైడ్ కార్డు

-మొదటిపేజీ తరువాయి

అందుబాటులోకి వస్తుందని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ డేటాను అన్ని కోణాల్లో ఏఐ సహాయంతో విశ్లేషిస్తే సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత పెరుగుతుందని అన్నారు. ఈ విధానం అనుసరించడం వల్ల నిజమైన అర్హులకు పథకాలు మరింత కచ్చితంగా చేరుతాయని, అదే సమయంలో అనర్హులను గుర్తించడం సులభమవుతుందని అభిప్రాయపడ్డారు. ప్రతి శాఖ వేర్వేరుగా కార్డులు ఇచ్చే పద్ధతికి బదులు, ఐటీ శాఖ ఆధ్వర్యంలో సమగ్ర సంక్షేమ కార్డ్ ఉండాలని రేవంత్ రెడ్డి సూచించారు. టెక్నాలజీపై పట్టున్న, చురుగ్గా పనిచేసే యువ అధికారులను ఈ ప్రక్రియకు వినియోగించాలని చెప్పారు. ఈ కార్డులో ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయ నిధి, ఫీజు రీయింబర్స్‌మెంట్, కార్మిక శాఖ, విద్యా శాఖ, బీమా పథకాలు, ప్రభుత్వం తీసుకొస్తున్న బీమా పథకాల వివరాలు ఉండాలని చెప్పారు. అవసరమైతే ఆధార్ నంబర్ తరహాలో రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక యూనిక్ ఐడెంటిటీ నంబర్ ఇచ్చేలా ఆలోచించాలని తెలిపారు. ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల ఎస్?ఈఈఈపీసీ సర్వే వివరాలను కూడా ఈ కార్డ్‌కు అనుసంధానం చేయాలని చెప్పారు. లబ్ధిదారుల వివరాలతో పాటు వివిధ శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల సంఖ్య, ఇతర వివరాలను సేకరించాలని ఐటీ శాఖను ఆదేశించారు. ఏఐ ఆధారిత ప్రొఫైలింగ్ జరగాలని సూచించారు. ఎక్కడైనా మరణ ధృవీకరణ పత్రం జారీ అయితే, ఆ సమాచారం చేయూత పెన్షన్ డేటాబేస్‌కు చేరాలని, వెంటనే దాని ఆధారంగా చర్యలు మొదలయ్యేలా ఉండాలని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్య ప్రొఫైల్‌ను కూడా సమగ్ర సంక్షేమ కార్డుతో లింక్ చేయాలని చెప్పారు. కేరళం నుంచి గల్ఫ్‌కు వలస వెళ్లే ఉద్యోగులకు అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేయాలని రేవంత్ రెడ్డి సూచించారు. నైపుణ్యాభివృద్ధి, శిక్షణ కార్యక్రమాలతో పాటు, పాస్‌పోర్టులు, వీసాల జారీకి సంబంధించిన సమాచారం ఒకేచోట అందుబాటులో ఉంచితే, అనధికార ఏజెంట్ల ప్రమేయం తగ్గుతుందని తెలిపారు. పేదలకు సంక్షేమ ఫలాలు ఖచ్చితంగా చేరేలా, తెలంగాణ ప్రభుత్వం అమలు చేసే ప్రతి పథకం ప్రభావాన్ని అంచనా వేసేలా సమగ్ర సంక్షేమ కార్డు ఉండాలని సీఎం స్పష్టం చేశారు. ఈ కార్డులపై మంత్రి శ్రీధర్ బాబు, సీఎస్ కె. రామకృష్ణారావు సీఎం ప్రత్యేక కార్యదర్శి బి.అజిత్ రెడ్డి, ఐటీ శాఖ జాయింట్ సెక్రటరీ అనుదీప్ దురిశెట్టితో పాటు ఇతర ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి ఈ విషయంపై ప్రత్యేకంగా చర్చించారు.

## తెలంగాణలో రాబోయేది బిజెపి డబుల్ ఇంజన్ సర్కారే:

**రంగారెడ్డి జిల్లా మే 28** మొయినాబాద్‌లో నిర్వహించిన "పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ్ మహాభియాన్" రంగారెడ్డి జిల్లా బిజెపి ప్రశిక్షణా తరగతుల్లో బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మారుతున్న కాలంతో పాటు పార్టీ సిద్ధాంతాలు, విధానాలపై కార్యకర్తలకు పూర్తి అవగాహన కల్పించడానికే ఈ శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మహిళల, పిల్లల హక్కుల కోసమే 'యూనిఫామ్ సివిల్ కోడ్' (జఅఅ):బిజెపి సిద్ధాంతంలో, మేనిఫెస్టోలో భాగమైన ఆర్టికల్ 370 రద్దును ఏ విధంగా సాధించామో, అదే విధంగా దేశానికి యూనిఫామ్ సివిల్ కోడ్ (జఅఅ) కూడా అంతే అవసరమని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికే ఉత్తరాఖండ్, గోవా, అస్సాం రాష్ట్రాలు ఈ చట్టాన్ని తీసుకొచ్చాయని.. అస్సాం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అత్యంత ప్రశంసనీయమని కొనియాడారు."జఅఅ అంటే ఏదో ఒక మతానికి వ్యతిరేకం కాదు. దీనివల్ల దేశంలోని మహిళలకు, చిన్న పిల్లలకు చట్టబద్ధమైన ఆస్తి హక్కులు, అడాప్షన్ హక్కులు లభిస్తాయి. షెడ్యూల్డ్ తెగల (ఒతీతిఎజీశ్రీబ) సంస్కృతీ, సాంప్రదాయాలకు మినహాయింపు ఇస్తూ.. దేశంలోని మిగతా అందరికీ ఒకే సివిల్ చట్టం వర్తిస్తుంది. ట్రిపుల్ తలాక్ రద్దుతో ముస్లిం మహిళలకు న్యాయం చేసిన ప్రధాని నరేంద్ర మోదీ గారిని దేశవ్యాప్తంగా మహిళలు స్వాగతిస్తున్నారని ఆయన గుర్తుచేశారు. ఓటర్ల జాబితా ప్రక్షాళన (ూఎఖీ) పై సుప్రీంకోర్టు ఇచ్చిన స్పష్టమైన తీర్పును భారతీయ జనతా పార్టీ స్వాగతిస్తోందని రాంచందర్ రావు గారు తెలిపారు. దొంగ ఓటర్లు, చనిపోయిన వారి ఓట్లను తొలగించేందుకు ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా తీసుకున్న ఈ నిర్ణయంపై కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లీస్ పార్టీలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. గతంలో కాంగ్రెస్ హయాంలో 10 సార్లు ఈ ప్రక్షాళన జరిగినా మాట్లాడని వారు.. ఇప్పుడు ఓటమి భయంతోనే ఈవీఎంలపై, ఎస్ఐఆర్ (ూఎఖీ) లపై సాకులు వెతుకుతున్నారని, తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. మరోవైపు కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీల మెంటాలిటీ ఒకటేనని, యువతను రెచ్చగొట్టి రైల్వే స్టేషన్లు, ఆఫీసులు తగలబెట్టించేటువంటి విచ్ఛిన్నకర శక్తులకు ఇరు పార్టీల నేతలు మద్దతు ఇస్తున్నారని ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులను, విద్యార్థులను మోసం చేస్తే.. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఉద్యోగాలు ఇవ్వకుండా, ఫీజ్ రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకుండా విద్యార్థులు, యువత భవిష్యత్తుతో ఆడుకుంటోందని విమర్శించారు. రైతులకు ఇస్తామన్న రూ. 15,000 రైతు భరోసా ఇప్పటివరకు సరిగ్గా ఇవ్వలేదని, ఒకటో తేదీన జీతాలు ఇస్తామని గొప్పలు చెప్పుకోవడం తప్ప ఉద్యోగులకు, రిటైర్డ్ సిబ్బందికి పెన్షన్లు, బెనిఫిట్స్ ఇవ్వలేని చేతగాని స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని ధ్వజమెత్తారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలకు అనేక చోట్ల కొనుగోలు కేంద్రాల్లోని రైతుల ధాన్యం, మక్కలు, జొన్నలు తడిసి ముద్దయ్యాయని, కొనే నాథుడు లేక రైతులు కన్నీరు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. "చివరి గింజ వరకు కొంటామని" చెప్పి, మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం, తన చేతగానితనాన్ని కేంద్రం మీదకు నెడుతోందని విమర్శించారు. రైతుల హక్కుల కోసం బిజెపి చేపట్టిన 'రైతు గోస – బిజెపి భరోసా' యాత్ర నిర్మల్ (సారంగపూర్) తో ముగిసినా.. రైతులకు న్యాయం జరిగే వరకు బిజెపి పోరాటం ఆగదని హెచ్చరించారు. బిజెపి నాయకులు, కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టి, హౌస్ అరెస్టులతో భయపెట్టాలని చూస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ప్రధాని నరేంద్ర మోదీ గారు ఈ దేశంలో అవినీతి రహిత, ప్రజా సంక్షేమ పాలన అందిస్తూ సరికొత్త రికార్డు సృష్టించారని కొనియాడారు. ప్రపంచ ఆర్థిక సంక్షోభంలో ఉన్నా.. భారతదేశం ఆర్థికంగా దూసుకుపోతూ త్వరలోనే మూడో స్థానానికి చేరబోతుందని, మోదీ గారి దార్శనికతతో 'వికసిత్ భారత్' సాధించి ప్రపంచంలోనే మొదటి స్థానంలో నిలుస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణకు కేంద్రం గత 12 ఏళ్లలో సుమారు రూ. 13 లక్షల కోట్లు కేటాయించిందని.. ప్రతినెలా 5 కిలోల ఉచిత బియ్యం, జాతీయ రహదారులు, ములుగులో సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ, బీబీనగర్ ఎయిమ్స్ (ంఎఎటూ), వరంగల్–ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టులు, రామగుండం ఎరువుల ఫ్యాక్టరీ పునరుద్ధరణ, జన్ ధన్ ఖాతాలు ఇవన్నీ మోదీ గారి వల్లే సాధ్యమయ్యాయని గుర్తుచేశారు. కార్యకర్తల శ్రమ, త్యాగాలు, ఎందరో సీనియర్ నాయకుల త్యాగాలతో నిర్మితమైన బిజెపి.. క్రమశిక్షణ గల 'క్యాడర్ బేస్' పార్టీ నుండి నేడు ప్రజల్లోకి దూసుకెళ్లి 'మాస్ బేస్' పార్టీగా అవతరిస్తోందని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పట్ల విసిగిపోయిన యువత, మహిళలు, ఐటీ ఉద్యోగులు, విద్యావంతులు ఒక కొత్త రాజకీయ మార్పును కోరుకుంటున్నారని, ఆ నమ్మకమే బిజెపి అని తెలిపారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని, ఇక్కడ కూడా "డబుల్ ఇంజన్ సర్కార్" ఏర్పాటు కోసం రంగారెడ్డి జిల్లా నుంచే కార్యకర్తలంతా విభేదాలు పక్కనపెట్టి, సమన్వయంతో ఒక బృహత్తర లక్ష్యంతో కలిసికట్టుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

## జెన్‌జీ ఆశించే విధంగా సంస్కరణలు

-మొదటిపేజీ తరువాయి

మంగళగిరిలో ఆయన మీడియాతో చిట్?చాట్ నిర్వహించారు. సంస్కరణలపై ఇగోలు లేకుండా కూర్చుని ఎంతైనా చర్చించేందుకు తెలుగుదేశం పార్టీ అందరి వేదికని లోకేశ్ స్పష్టం చేశారు. రెండో రోజు మహానాడులో మధ్యాహ్నం వరకూ 11.27లక్షల మంది హాజరయ్యారని పేర్కొన్నారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు ఇస్తే తప్పేంటని ప్రశ్నించారు. అతివలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు టీడీపీ కట్టుబడి ఉందని తెలిపారు. అంతేకాక నియోజకవర్గాల్లో సమర్థ మహిళ నాయకత్వాన్ని ప్రోత్సహిస్తామని వివరించారు. ఈ సంస్కరణను ఓ క్రమపద్ధతిలో చేసి చూపెడతామన్నారు. డీఎస్సీలో ఒక్క నియామకమైనా నిబంధనలకు విరుద్ధంగా ఉందనే విషయాన్ని చూపే ధైర్యం గొడ్డలి పార్టీ నేతకు ఉందా అని లోకేశ్ ప్రశ్నించారు. దీనిపై ఎన్ని కోర్టు కేసులు వేసినా న్యాయస్థానం అన్నింటికీ క్లీన్?చిట్ ఇచ్చిందని గుర్తు చేశారు. జగన్ ట్యూబ్?లైట్ కాబట్టే నియామకాలు జరిగిన ఆరు నెలల తర్వాత డీఎస్సీపై అసత్య ప్రచారాలు చేస్తున్నాడని మండిపడ్డారు. రాజారెడ్డి రక్తచరిత్రపై జగనే ప్రస్తావన తెచ్చి ప్రజలందరికీ తెలిసేలా చేశారని లోకేశ్ ఎద్దేవా చేశారు. వివరించారు. ఈ సంస్కరణను ఓ క్రమపద్ధతిలో చేసి చూపెడతామన్నారు. డీఎస్సీలో ఒక్క నియామకమైనా నిబంధనలకు విరుద్ధంగా ఉందనే విషయాన్ని చూపే ధైర్యం గొడ్డలి పార్టీ నేతకు ఉందా అని లోకేశ్ ప్రశ్నించారు. దీనిపై ఎన్ని కోర్టు కేసులు వేసినా న్యాయస్థానం అన్నింటికీ క్లీన్?చిట్ ఇచ్చిందని గుర్తు చేశారు. జగన్ ట్యూబ్?లైట్ కాబట్టే నియామకాలు జరిగిన ఆరు నెలల తర్వాత డీఎస్సీపై అసత్య ప్రచారాలు చేస్తున్నాడని మండిపడ్డారు. రాజారెడ్డి రక్తచరిత్రపై జగనే ప్రస్తావన తెచ్చి ప్రజలందరికీ తెలిసేలా చేశారని లోకేశ్ ఎద్దేవా చేశారు.

# అంగరంగ వైభవంగా మహానాడు మహా జోష్

**- బిఎన్టీఆర్ ఆశయాల సాధనకే మహానాడు లక్ష్యం**
**- పండుగను లైవ్‌లో వీక్షించిన టీడీపీ శ్రేణులు**





పులివెందుల కదిలించే వార్త మే 28
తెలుగుదేశం పార్టీ (టీడీపీ) మహానాడు రెండవ రోజు కార్యక్రమాలు పులివెందుల టిడిపి కార్యాలయంలో బీటెక్ రవి అధ్యక్షతన క్లస్టర్లలో హైబ్రిడ్ పద్ధతిలో ఘనంగా జరిగాయి. పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ జయంతి సందర్భంగా నిర్వహించిన ఈ పసుపు పండుగలో భాగంగా అభివృద్ధి, సంక్షేమం, రాజకీయ తీర్మానాలపై ముఖ్య నేతలు ప్రసంగించారు.వాటిలోభాగంగా యుగపురుషుడు, విశ్వ విఖ్యాత నట సార్వభౌముడు, నందమూరి తారక రామారావు 103వ జయంతి సందర్భంగా గురువారం పులివెందుల పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హైబ్రిడ్ విధానంలో రెండవరోజు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుల కోసం ఏర్పాటు చేసిన భోజన ఏర్పాట్లను బీటెక్ రవి మరియు అక్కులుగారి విజయ్ కుమార్ రెడ్డి వీక్షించారు. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూతెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "పసుపు పండుగ మహానాడు -- 2026" కార్యక్రమం రెండవ రోజు అంగరంగ వైభవంగా జరిగింది. మహానాడు కేవలం పార్టీ సమావేశం మాత్రమే కాదని, తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక అని, పార్టీ సిద్ధాంతాలను గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేయాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.మహానాడు కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు భారీ సంఖ్యలో హాజరై పసుపు పండుగ వాతావరణాన్ని సృష్టించారు.పసుపు జెండాలతో అలంకరించిన సభా ప్రాంగణం, భారీ ఫ్లెక్సీలు, పార్టీ నినాదాలు, నాయకుల సందేశాలతో కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. రాష్ట్రస్థాయి మహానాడును వర్చువల్ విధానంలో ప్రత్యక్ష ప్రసారం చేయడంతో కార్యకర్తలు పార్టీ తీర్మానాలు, భవిష్యత్ కార్యాచరణ, ప్రజా సమస్యలపై జరుగుతున్న చర్చలను ఆసక్తిగా వీక్షించారు. భారీ ఎల్ఈడి స్క్రీన్ల ద్వారా మహానాడు ప్రసంగాలను తిలకిస్తూ కార్యకర్తలు కరతాళ ధ్వనులతో నాయకత్వానికి మద్దతు తెలిపారు.తెలుగు జాతి ఆత్మగౌరవానికి ప్రతీక ఎన్టీఆర్" అంటూ కార్యకర్తలు నినాదాలు చేశారు. మహానాడు కేవలం పార్టీ సమావేశం మాత్రమే కాదని, తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక అని, పార్టీ సిద్ధాంతాలను గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేయాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి శ్రేణులు మహిళలు కార్యకర్తలు శ్రేయోభిలాషి తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు ప్రజల ఆరాధ్యుడు, విశ్వ విఖ్యాతుడు ఎన్టీఆర్

**- మహనీయుని స్మరణలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు**

పులివెందుల కదిలించే వార్త మే 28 పులివెందుల టిడిపి కార్యాలయంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మహానాడు కార్యక్రమాల్లో భాగంగా గురువారం నందమూరి తారక రామారావు జన్మదినాన్ని, పురస్కరించుకొని టిడిపి సీనియర్ నాయకుడు మద్దూరు వెంకటరామిరెడ్డి, ఆ క్కుల గారి విజయ్ కుమార్ రెడ్డి, మరియు టిడిపి శ్రేణులు నాయకులు కలిసి నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలవేసి ఆయన సేవలను స్మరించుకుంటూ ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూకృషి ఉంటే మనుషులు ఋషు లౌతారు. మహాపురుషులౌతారు" అనే మాటకు నిలువెత్తు నిదర్శనం అన్న ఎన్టీఆర్. తెలుగు ప్రజల ఆరాధ్యుడు, విశ్వ విఖ్యాతుడు, మహామనిషి శ్రీ నందమూరి తారక రామారావు 103వ జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పిస్తున్నామని,1923 మే 28న కృష్ణా జిల్లా నిమ్మకూరులో జన్మించిన ఆయన తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన కారణజన్ముడు. సినీ వినీలాకాశంలో రాముడుగా, కృష్ణుడుగా చెరగని ముద్ర వేసిన ఆయన రాజకీయ రంగంలో ధృవతారగా వెలిగారు. తెలుగు ప్రజల జీవితాల్లో పెను మార్పులు తెచ్చిన ఆధునిక సంఘ సంస్కర్త ఆయన. ఆ యుగ పురుషుడికి మరొక్కమారు శ్రద్ధాంజలి ఘటిస్తున్నామని తెలియజేశారు



ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు

# అపారమైన స్నేహ భావానికి, సోదరత్వానికి ప్రతీక బక్రీద్ పండుగ

**- బక్రీద్ ఈద్-ఉల్-అధా శుభాకాంక్షలు**

పులివెందుల కదిలించే వార్త మే 28
బక్రీద్ (ఈద్–ఉల్–అధా) అనేది కేవలం త్యాగానికి మాత్రమే కాకుండా అపారమైన స్నేహ భావానికి, సోదరత్వానికి ప్రతీక. ముస్లింలు ఎంతో పవిత్రంగా జరుపుకునే ఈ పండుగ సమాజంలో మానవతా విలువలు, శాంతి, సామరస్యాలు వెల్లివిరిసేలా చేస్తుందని ,కడప పార్లమెంట్ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి అక్కులుగారి విజయ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. గురువారంబక్రీద్ పండుగ సందర్భంగా క్లస్టర్ 4 హైబ్రిడ్ విధానంలో ఏర్పాటు చేసిన పులివెందుల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ముస్లిం సోదరులు ఉర్దూ అకాడమీ డైరెక్టర్ షేక్ మహబూబ్ భాషా కి కడప పార్లమెంట్ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి అక్కులుగారి విజయ్ కుమార్ రెడ్డి ఒకరినొకరు ఆలింగనం (కౌగిలించుకుని) చేసుకుని బక్రీద్"ఈద్ ముబారక్" అని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు



# భక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుకలు

సింహాద్రిపురం కదిలించే వార్త మే 28
భక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుకలు సింహాద్రిపురం గ్రామం మరియు పలు గ్రామాల్లో ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను భక్తి శ్రద్ధలతో, ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. గురువారం బక్రీద్పండుగ సందర్భంగా ఉదయం నుంచే ముస్లింలు నూతన వస్త్రాలు ధరించి కుటుంబ సభ్యులతో కలిసి ఈద్గాహ్‌లకు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ప్రార్థనల అనంతరం సంప్రదాయం ప్రకారం మేకలు, గొర్రెలను ఖుర్బానీ చేసి వాటి మాంసాన్ని బీదలకు, బంధువు లకు, స్నేహితులకు పంచిపెట్టారు.హిందూ, ముస్లింలు కలిసి పరస్పరం శుభాకాంక్షలు తెలుపు కుంటూ సోదరభావాన్ని చాటుకున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను భక్తి శ్రద్ధలతో, ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, త్యాగస్ఫూర్తిని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు



# త్యాగానికి ప్రతీక ఈదుల్ అధా.

**- వేంపల్లెలో సామూహిక ప్రార్థనలు చేసిన ముస్లిం సోదరులు.**

వేంపల్లె కదిలించే వార్త మే 28
ముస్లింలు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకునే పవిత్రమైన పండుగ నైనా ఈదుల్–అధా (బక్రీద్) త్యాగానికి ప్రతీకనని మౌలానా అబుబకర్ పేర్కొన్నారు. బక్రీద్ పండుగను పురస్కరించుకొని గురువారం వేంపల్లెలోని ఉర్దూ ఘర్ షాదీ సమీపంలో ఉన్న ఈద్గా మైదానంలో, వైఎస్ మదీనాపురం సమీపంలోని ఈద్గాలో రెండు చోట్ల ముస్లిం మైనార్టీ సోదరులు అందరూ సామూహిక ప్రార్థనలు చేపట్టారు. దీంతో ముస్లిం సోదరులు అందరూ చిన్న, పెద్ద అనే తేడా లేకుండా కొత్త బట్టలను ధరించి ర్యాలీగా వేంపల్లెలోని నాలుగు రోడ్ల కూడలిలో ఉన్న మక్కా మర్కస్ మసీదు వద్ద నుండి ఈద్గాకు చేరుకున్నారు. అనంతరం మర్కస్ మదరాసా మౌలానా అబుబకర్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రార్థనలకు ముందు ముస్లిం సోదరులను ఉద్దేశించి మౌలానా మాట్లాడుతూ దేవుని పట్ల విశ్వాసాన్ని, భక్తిని చాటుకోవడమే ఈ పండుగ అసలు అంతరార్థం అన్నారు. ఇస్లామిక్ నియమాల ప్రకారం జంతువులను ఖుర్బానీ (బలి) ఇస్తారని తెలిపారు. ఈ మాంసాన్ని మూడు భాగాలుగా చేసి ఒక భాగం పేదలకు, మరో భాగం బంధుమిత్రులకు, ఇంకో భాగం తమ కుటుంబ సభ్యులకు పంపిణీ చేయాలని కోరారు. ముస్లింలు సోదరులు తమ జీవితకాలంలో ఒక్కసారైనా సౌదీ అరేబియాలోని మక్కా నగరానికి వెళ్లి హజ్ యాత్ర చేయాలని ఇస్లాం సూచిస్తున్నట్లు తెలిపారు. బక్రీద్ జరిగే మాసంలోనే ఈ పవిత్ర యాత్ర పరిపూర్ణమవుతుందని తెలిపారు. బక్రీద్ అనేది కేవలం జంతు బలి మాత్రమే కాదని మనిషిలోని అహంకారం, స్వార్థం, లోభం, ఈర్ష్యలను త్యజించి, దేవునిపై



పరిపూర్ణ నమ్మకాన్ని ఉంచాలనే అంతరార్థం ఇందులో దాగి ఉందన్నారు. నమాజ్ అనంతరం అందరూ ఒకరినొకరు ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అలాగే బంధువులు, స్నేహితులను ఇళ్లకు వెళ్లి విందును అరగించారు.

# ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను ప్రోత్సహించడమే వై.జి.ఆర్.ట్రస్ట్ లక్ష్యం

**- రేపు సింహాద్రిపురంలో జడ్పీ హైస్కూల్ టాపర్లకు నగదు బహుమతుల పంపిణీ**



సింహాద్రిపురం కదిలించే వార్త మే 28:
సింహాద్రిపురం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను ఉన్నత చదువుల వైపు ప్రోత్సహించడమే వై.జి.ఆర్. ట్రస్ట్ ముఖ్య ఆశయమని ఆ ట్రస్ట్ చైర్మన్,నంద్యాల పల్లె గ్రామానికి చెందిన ఎర్ర నాగు శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ నెల 30వ తారీఖున (శనివారం) సింహాద్రిపురం జడ్పీ హైస్కూల్ ఆవరణలో మూడవ వార్షిక నగదు బహుమతి పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు ఆయన గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.?మండలంలోని 8 ప్రభుత్వ జడ్పీ హైస్కూళ్లలో పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించి,టాప్ ప్లేస్‌లో నిలిచిన విద్యార్థులను ఈ కార్యక్రమంలో ప్రత్యేకంగా సత్కరించనున్నారు విద్యార్థులను ప్రోత్సహించేందుకు మొదటి స్థానం వచ్చిన వారికి రూ.4,000 నగదు బహుమతి,?రెండవ స్థానం వచ్చిన వారికి రూ.3,000 నగదు బహుమతి,?మూడవ స్థానం వచ్చినవారికి రూ.2,000 నగదు బహుమతి ని అందజేయనున్నారు.?ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కృషిని గుర్తించి వారిని ప్రోత్సహించడం సమాజ బాధ్యత అని అందుకే మా వై.జి.ఆర్.ట్రస్ట్ గత మూడు సంవత్సరాలుగా ఈ సేవా కార్యక్రమాన్ని నిరంతరాయంగా నిర్వహిస్తోందని ట్రస్ట్ చైర్మన్ ఎర్ర నాగు శ్రీధర్ రెడ్డి తెలియజేశారు.?ఈ పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమానికి మండలంలోని విద్యాభిమానులు,తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు మరియు గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో హాజరై,విద్యార్థులను ఆశీర్వదించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ట్రస్ట్ చైర్మన్ శ్రీధర్ రెడ్డి కోరారు.

# ఉత్సాహంగా హైబ్రిడ్ మహానాడు' కార్యక్రమం





సింహాద్రిపురం కదిలించే వార్త మే 28 తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'హైబ్రిడ్ మహానాడు' కార్యక్రమంలో భాగంగా పులివెందుల నియోజకవర్గం సింహాద్రిపురం మండలం నా స్వగ్రామంలోని గెస్ట్ హౌస్‌లో డిజిటల్ మహానాడు కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్ర తుంగభద్ర ప్రాజెక్టు హైలెవెల్ కెనాల్ చైర్మన్ ,సింహాద్రిపురం మండల టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి జోగిరెడ్డి , పులివెందుల నియోజకవర్గ క్లస్టర్ ఇంచార్జ్ మారెడ్డి భరత్ రెడ్డి క్లస్టర్–01 సింహాద్రిపురం మండల నాయకులు, కార్యకర్తలతో కలిసి ఉత్సాహంగా వీక్షించారు.ఈ కార్యక్రమంలో సింహాద్రిపురం మండల క్లస్టర్ ఇంచార్జ్ శ్రీధర్ రెడ్డి , పులివెందుల టీడీపీ సోషల్ మీడియా ఇంచార్జ్ వర్ధన్ రెడ్డి , టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం స్వర్గీయ ఎన్టీఆర్ జన్మదినం సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

# పండుగల మహానాడు కార్యక్రమం మహానాడు ప్రసంగాల లో కొత్త ఉత్సాహం





వేముల కదిలించే వార్త మే 28
తెలుగుదేశం పార్టీ హైబ్రిడ్ మహానాడు కార్యక్రమాన్ని పులివెందుల నియోజకవర్గంలోని వేముల మండలంలో పండుగ వాతావరణం లో ఘనంగా నిర్వహించారు. టీడీపీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారథి రెడ్డి, వేముల మండల టీడీపీ ఇంచార్జ్ బ్రహ్మయ్య ఆధ్వర్యంలో క్లస్టర్–6 వేముల శివాలయం సమీపంలోని టీటీడీ కళ్యాణమండపం వద్ద మండల నాయకులు, కార్యకర్తలతో కలిసి డిజిటల్ మహానాడును పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి , పులివెందుల జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి , వెంపల్లె టీడీపీ ఇంచార్జ్ అజ్జుగుట్టు రఘునాథరెడ్డి వీక్షించడం జరిగింది.అనంతరం ఎన్టీఆర్ జన్మదినం సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంపై నాయకులు కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. మహానాడు ప్రసంగాలు కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి. ఈ కార్యక్రమంలో వేముల మండల టిడిపి నాయకులు గ్రామ ప్రజలు మహిళ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# ఘనంగా బక్రీద్ వేడుకలు

**- ఎస్సై ఘన మద్దిలేటి ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు**





తొండూరు కదిలించే వార్త మే 28
తొండూరు మండల పరిధిలోని మల్లెల గ్రామంలో గురువారం బక్రీద్ పండుగను ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో,సంతోషంగా జరుపుకున్నారు. ఉదయం స్థానిక ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకుని బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. త్యాగానికి ప్రతీకగా ఖుర్బానీ కార్యక్రమాలు నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తొండూరు ఎస్సై ఘన మద్దిలేటి ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. గ్రామంలోని ప్రధాన కూడళ్లు,ఈద్గా వద్ద ప్రత్యేక పికెట్లు ఏర్పాటు చేసి నిరంతరం గస్తీ నిర్వహించారు. పోలీసుల పటిష్ట చర్యలతో పండుగ ప్రశాంత వాతావరణంలో ముగిసిందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## భక్తిశ్రద్ధలతో శిరిడి సాయిబాబాకి విశేష పూజలు

### - ప్రత్యేక అలంకరణలో సాయినాధుడు



పులివెందుల అర్బన్ కదిలించే వార్త మే 28

పులివెందుల పట్టణంలోని పార్నపల్లి రోడ్డు సమీపంలో మొట్టమొదటిగా కొలువైన శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో గురు వారం షిరిడి సాయిబాబా ఆలయంలో విశేష పూజలు నిర్వ హించారు. ఉదయాస్తమాన స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు మురళి స్వామి ఆధ్వర్యంలో సాయినాధునికి ఉదయం కాగడ హారతి, పంచామృ తాభిషేకం, సహస్రనామార్చన, అష్టోత్తర శతనామావళి, తదితర పూజా కార్యక్రమాల అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు . మధ్యాహ్నం 12 గంటలకు మధ్యాహ్నం హారతి సాయంకాలం 6 గంటలకు సంధ్య హారతి రాత్రి 9 గంటలకు శేజ హారతులు స్వామివారికి అర్పించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య మాట్లాడుతూ ప్రతి గురువారం ఆలయంలో భక్తుల సహాయ సహకారాలతో అన్నదాన కార్యక్రమాలు విశేషంగా నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా ప్రతి గురువారం పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించుకోవడం జరుగుతోందని తెలియజేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు.

### - తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని చాటి చెప్పిన మహానేత ఎన్టీఆర్

### - మల్లంగి భాస్కర్ రెడ్డి, డివి సుబ్బారెడ్డి



వేంపల్లె కదిలించే వార్త మే 28 స్థానిక పట్టణంలో తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకులు, దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జయంతి వేడుకలు మల్లంగి భాస్కర్ రెడ్డి, డీవీ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహానేత ఎన్టీఆర్ అని కొనియాడారు. పేదలు, రైతులు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఆయన ప్రవేశపెట్టిన పథకాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ప్రజాసేవే ధ్యేయంగా రాజకీయాలను నడిపిన మహానుభావుడిగా ఎన్టీఆర్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. ఎన్టీఆర్ ఆశయాలు, సిద్ధాంతాల సాధనే తెలుగు దేశం పార్టీ లక్ష్యమని పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎన్టీఆర్ చూపిన మార్గంలో ప్రజాసేవకు అంకితభావంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఏమిరెడ్డి కృష్ణారెడ్డి, ఆర్వీ రమేష్, చంద్రాయుడు, పోతిరెడ్డి శివ, ప్రభాకర్ నాయుడు, పూర్ణచంద్ర రెడ్డి, పురుషోత్తం రెడ్డి, చైతన్య, ఖాన్, గంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి సేవలో లోకేశ్వర్ రెడ్డి - కరుణాకర్ రెడ్డి



బ్రహ్మంగారిమఠం కదిలించే వార్త మే 28జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారిని గురువారం కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి పిఎ లోకేశ్వర్ రెడ్డి గన్ మెన్ కరుణాకర్ రెడ్డి వారి కుటుంబ సభ్యులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వీరికి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం మఠాధిపతి సోదరులు శ్రీ దత్తాత్రేయ స్వామి వారు ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం వారిని ఘనంగా సన్మానించారు. అనంతరం శ్రీ కనుమ పోలేరమ్మ అమ్మవారిని దర్శించుకుని అక్కడ కుంకుమ అర్చన ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి స్థానిక మండల వైఎస్సార్సీపి నాయకులు బద్దెల శ్యాంసుందర్ రెడ్డి దగ్గరుండి అన్ని ఏర్పాట్లను ఏర్పాటు చేశారు.

## తెదేపా నేతచే కుప్పాలపల్లి వాసులకు తాగునీటి సరఫరా.



వేంపల్లె కదిలించే వార్త మే 28

వేంపల్లె మండలంలోని కుప్పాలపల్లి దళితవాడ వాసులకు గురువారం తెదేపా నేత చాపాడు చంద్రశేఖర్ రెడ్డి తన సొంత డబ్బులు ఇచ్చి ట్యాంకర్ల ద్వారా తాగునీరు అందించారు. సదరు దళితవాడలో 300 కుటుంబాలు పైగా నివసిస్తున్నాయి. గ్రామంలో ఉన్న తాగునీటి పథకం మరమ్మతులకు గురి కావడంతో నెల రోజులుగా వారికి తాగునీరు అందడం లేదు. దీంతో ఈ విషయాన్ని కొందరు తెదేపా నేత చంద్రశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. పులివెందుల నియోజకవర్గ తెదేపా ఇన్చార్జి బీటెక్ రవి, మండల తెదేపా కన్వీనర్ రామ ముని రెడ్డి, మండల తెదేపా ఉపాధ్యక్షుడు పసుపులేటి వీరభద్ర ఆదేశాల మేరకు తెదేపా చంద్రశేఖర్ రెడ్డి సదరు దళితవాడ వాసులకు మూడు ట్యాంకర్లతో తాగునీరు అందించి వారి దాహార్తి తీర్చారు. మండు వేసవిలో సొంత డబ్బులు వెచ్చించి ట్యాంకర్లతో నీరు సరఫరా చేసిన చంద్రశేఖర్ రెడ్డిని దళితవాడ వాసులు అభినందించారు.

# ప్రకృతి కన్నెర్ర - సాంకేతిక లోపాలతో రైతాంగ ఆవేదన

### - మీదిపెంట్లలో దెబ్బతిన్న అరటి పంట క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఎంపి వైస్ అవినాష్ రెడ్డి





**వేముల కదిలించే వార్తమే 28:** ప్రకృతి ప్రతాపానికి మరియు వెదర్ స్టేషన్లో సాంకేతిక లోపాలతో రైతాంగం ఆవేదన చెందుతున్నారని వేముల మండలం లోని స్థానిక మీధిపెంట్ల గ్రామం నందు తాజాగా మంగళవారం రాత్రి సంభవించిన ప్రకృతి విపత్తులో ఈదురుగాలులు, వర్షాలకు విరిగిపడిన అరటి చెట్లను ఎంపీ అవినాష్ రెడ్డి గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పులివెందుల నియోజకవర్గం వేముల మండలంలో కూలిపోయిన అరటిపంటను జిల్లా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి గురువారం పరిశీలించి గత రెండు రోజులుగా వేస్తున్న ఈదురుగాలులకు అరటిపంట నేల కొరిగి వేలాదికలలో పట్టణస్టం మరియు లక్షలాది రూపాయల పెట్టుబడి నేల పాలు కావడం పట్ల ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అవినాష్ రెడ్డి మాట్లాడుతూ వాతావరణ కేంద్రం వల్ల గాలి వేగం రికార్డులు పరిశీలిస్తే సాంకేతిక డొల్లతనం మళ్ళీ బయటపడిందని వేముల వాతావరణ కేంద్రంలో గాలి వేగం వెదర్ స్టేషన్లో రికార్డ్ నాట్ అప్లికేబుల్ అని తేలిందని, నల్లచెరువు పల్లెలో గంటకు 9.2 గా నమోదయిందని తోటలో కళ్ళముందే నేలమట్టమైనా ఇలాంటి సాంకేతిక లోపాల వల్ల వాతావరణ రికార్డులలో గాలి వేగం తక్కువగా నమోదు కావడం లేదా అసలు నమోదు కాకపోవడం వల్ల ఈసారి కూడా రైతులకు బీమా సొమ్ము అందకుండా పోయే ప్రమాదం ఉన్నదని ఆందోళన వ్యక్తం వ్యక్తం చేశారు. నీళ్ల సమస్య, గిట్టుబాటు ధర వంటి ఎన్నో సవాళ్లను అధిగమించి కష్టపడి పంట పండిస్తే ప్రకృతి కన్నెర్ర చేసి రైతుల నోటి ముద్దను లాగేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత మార్కెట్ ధరల ప్రకారం టన్ను అరటిరూ 25000 పలుకుతుందని, ఎకరాకు సగటున 20 నుంచి 30 టన్నుల దిగుబడి వచ్చే తరుణంలో తోటలు ధ్వంసం అయ్యాయని పేర్కొన్నారు. దీనివల్ల ప్రతి రైతుకు ఎకరాకు రూ 5 లక్షల నుంచి రూ 6లక్షల వరకు భారీ నష్టం వాటిల్లిందని దాదాపు 115 హెక్టార్లు ఎకరాల్లో పంట దెబ్బతిని రైతాంగం కోలుకోలేని స్థితికి చేరుకుందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులకు వెంటనే ఇన్పుట్ సబ్సిడీ అందించాలని, నష్టాన్ని అంచనా వేసి పరిహారం చెల్లించాలని ఎంపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.115 హెక్టార్లు అరటిపంట నష్టం సంభవించినట్లు ఉద్యాన శాఖ అధికారి రాఘవేంద్ర రెడ్డి తెలిపారు క్షేత్రస్థాయిలో పంట నష్టాన్ని అంచనా వేస్తున్నానని పూర్తి చేసి నివేదికను ఉన్నతాధికారులకు పంపనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నాగెళ్ళ సాంబశివరెడ్డి, జడ్పీటీసీ కోకటం వెంకట బయపు రెడ్డి, మాజీ పిసిబి డైరెక్టర్ మరకా శివకృష్ణారెడ్డి,ఎంపీపీ చల్లా గంగాదేవి వెంకట నారాయణ,రైతులు, వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు



**పులివెందుల అర్బన్ కదిలించే వార్త మే 28:**

పులివెందుల పట్టణంలో ముస్లిం సోదరులు త్యాగానికి ప్రతీక అయిన బక్రీద్ (ఈద్-ఉల్-అజ్హా) పండుగను గురువారం అత్యంత భక్తిశ్రద్ధల తో జరుపుకున్నారు.ఉదయం నుంచే ముస్లింలు నూతన వస్త్రాలు ధరించి,సుగంధ ద్రవ్యాలు అద్దుకుని పట్టణంలోని ఈద్గా మైదానానికి భారీగా చేరుకొని ఈద్గా వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థనలలో ముస్లింలు ఏకధాటిగా కూర్చుని అల్లాహ్‌ను స్మరిస్తూ నమాజ్ చేశారు.ఈ సందర్భంగా మత గురువులు (ఇమామ్) బక్రీద్ పండుగ విశిష్టతను,హాజరత్ ఇబ్రహీం త్యాగాన్ని కొనియాడుతూ ప్రవచనాలు వినిపించారు.సమాజంలో ప్రతి ఒక్కరూ శాంతి, సౌభ్రాతృత్వాలతో మెలగాలని, పేదలకు సహాయం చేయడమే పండుగ యొక్క ముఖ్య ఉద్దేశమని పిలుపునిచ్చారు. ప్రపంచవ్యాప్తంగా శాంతి విలసిల్లాలని,వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలతో దేశం సుభిక్షంగా ఉండాలని ఈద్గా మైదానంలో ముస్లిం సోదరులు ప్రత్యేక దువా (ప్రార్థన) చేశారు.నమాజ్ అనంతరం ముస్లిం సోదరులు ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ ఈద్ ముబారక్ అంటూ పండుగ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. కులమతాలకు అతీతంగా స్థానిక ప్రజాప్రతినిధులు,వివిధ పార్టీల నాయకులు,హిందూ బంధువులు ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేయడం ఇక్కడి మతసామరస్యానికి అద్దం పట్టింది.ప్రత్యేక ప్రార్థనల తర్వాత ?ఇంటికి చేరుకున్న ముస్లింలు సాంప్రదాయబద్ధంగా అల్లాహ్ పేరిట కుర్బానీ (జీవాల త్యాగం)ఇచ్చారు.ఆ మాంసాన్ని మూడు భాగాలుగా విభజించి ఒక భాగాన్ని పేదలకు,మరో భాగాన్ని బంధుమిత్రులకు పంపిణీ చేసి, మిగిలిన భాగాన్ని తమ కుటుంబం కోసం ఉంచుకుంటూ త్యాగ నిరతిని చాటుకున్నారు.పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ముందస్తు భద్రతా చర్యలు చేపట్టారు.

# హైబ్రిడ్ మహానాడుకు పోటెత్తిన టీడీపీ శ్రేణులు

### - హైబ్రిడ్ మహానాడు కార్యక్రమంలో భారీగా పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు

### - వచ్చే మహానాడు నాటికి అన్న క్యాంటీన్ ఏర్పాటు చేస్తాం

### - టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బీటెక్ రవి



**వేంపల్లె కదిలించే వార్త మే 28** స్థానిక పట్టణంలోని తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమాలు జోరుగా సాగుతున్నాయి. పట్టణంలోని ఎస్ఎన్ఆర్ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన హైబ్రిడ్ మహానాడు కార్యక్రమాన్ని పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ (బీటెక్ రవి), జడ్పీటీసీ మారెడ్డి లతారెడ్డి తదితర ముఖ్య నేతలతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి అధికారికంగా ప్రారంభించారు. వేంపల్లి మండల పరిధిలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలిరావడంతో కళ్యాణ మండపం పసుపుమయంగా మారింది. ఈ సందర్భంగా దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్‌చార్జ్ బీటెక్ రవి మాట్లాడుతూ కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపారు. వచ్చే మహానాడు నాటికి వేంపల్లిలో అన్న క్యాంటీన్ ఏర్పాటు చేస్తామని ఆయన ఈ వేదికగా హామీ ఇచ్చారు. అలాగే వేంపల్లి పట్టణ ప్రజలకు అవసరమైన అన్ని రకాల అభివృద్ధి పనులను ప్రాధాన్యత క్రమంలో చేపడతామని, పాపాగ్ని నదికి నీటిని విడుదల చేసి ఈ ప్రాంత నీటి సమస్యను పరిష్కరిస్తామని బీటెక్ రవి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల పరిశీలకులు రఘునాథ్ రెడ్డి, కన్వీనర్ రామముని రెడ్డి, రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ జగన్నాథ్ రెడ్డి, బాలస్వామి రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నామా వేమకుమార్, టౌన్ క్లస్టర్ ఇన్‌చార్జ్ మహమ్మద్, మండల ఉపాధ్యక్షుడు పసుపులేటి వీరభద్ర, సింగారెడ్డి శివకృష్ణారెడ్డి, దేవర్ల చంద్రశేఖర్ రెడ్డి, డక్కా రమేష్, దేవస్థాన చైర్మన్లు వెంకటస్వామి, పీవీ రమణ తదితర నాయకులు పాల్గొన్నారు.

# బక్రీదు శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ అవినాష్ రెడ్డి





**పులివెందుల కదిలించే వార్త మే 28** హజ్రత్ ఇబ్రహీం త్యాగానికి ప్రత్యేకగా నిర్వహించుకునే బక్రీద్ పర్వదిన సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు జిల్లా ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. గురువారం బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. స్వార్థం అసూయ రాగ ద్వేషాలను విడిచిపెట్టి మానవుల్లో త్యాగాన్ని వ్యాపింప చేయడమే బక్రీద్ పండుగ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. త్యాగబుద్ధిని నిజమైన భక్తి ప్రపత్తులు కలిగి ఉన్నవారే దైవ కృపకు పాత్రులు అవుతారు అనే సూక్తిని బక్రీద్ మనకు తెలియజేస్తోందని నేటి ఆధునిక కాలంలో సాటి మనిషిని ప్రేమించే వారే నిజమైన దైవ భక్తులుగా పరిగణించబడతారని, హజ్రత్ ఇబ్రహీం స్ఫూర్తిగా అందరూ సాటివారిని ఆదరిస్తూ సహృదయంతో ముందుకు సాగాలని అల్లా ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

# యువతను ప్రోత్సహించడంలో బీటెక్ రవి ముందుంటాడు

### - హైబ్రిడ్ మహానాడు వేడుకలలో ఉత్సాహంగా ఎర్రగుడి పల్లె యువత



**పులివెందుల కదిలించే వార్త మే 28**

అన్ని రంగాలలో యువతను ప్రోత్సహించడంలో పులివెందుల టిడిపి ఇన్చార్జి బీటెక్ రవి ముందుంటారని జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. పులివెందులలో రెండు రోజులపాటు అత్యంత వైభవంగా జరిగినటువంటి హైబ్రిడ్ మహానాడు 2026 వేడుకలు విజయవంతం కావడం పట్ల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమ విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతూనే మహానాడు కార్యక్రమాలలో చురుకుగా పని చేసినటువంటి ఎర్రగుడి పల్లె యువతను విజయ్ కుమార్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మెహబూబ్ భాష, విశ్వనాథరెడ్డి, మహేష్ రెడ్డి, మరియు ఎర్రగుడిపల్లె యువత పాల్గొన్నారు.

# కడప నగరంలో ఏర్పాటు చేసిన క్లస్టర్లలో మహానాడు ప్రత్యక్ష ప్రసారం వీక్షణ.


## - ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే మాధవి, జోనల్ కో-ఆర్డినేటర్ శ్రీనివాస రెడ్డి.



కడప మే 28 కదిలించే వార్త

అమరావతి వేదికగా అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న డిజిటల్ మహానాడు కార్యక్రమాన్ని కడప నగరంలో విస్తృతంగా వీక్షించడం జరిగింది. ఇందులో భాగంగా నగరంలోని పాలెం పల్లె లో రాజు వెంకటసుబ్బారెడ్డి, యువరాజ్ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్లస్టర్ లలో జరుగుతున్న మహానాడు వీక్షణ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి అనంతపురం-హిందూపురం జోనల్ కో-ఆర్డినేటర్ శ్రీ రెడ్డెప్పగారి శ్రీనివాస రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా యుగపురుషుడు, స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతిని పురస్కరించుకుని క్లస్టర్ల పరిధిలో నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కటింగ్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా క్లస్టర్ల స్క్రీన్ల ద్వారా మహానాడు ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాలను, పార్టీ అధిష్టానం శ్రేణులకు అందించిన దిశానిర్దేశాన్ని స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి వారు వీక్షించారు. ఈ కార్యక్రమంలో కడప నగరంలోని ఆయా డివిజన్ల ముఖ్య నాయకులు, పార్టీ ప్రతినిధులు, వివిధ విభాగాల కమిటీ సభ్యులు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరూ పాల్గొన్నారు.

# భౌతికశాస్త్ర విభాగం, ప్రభుత్వ పురుషుల కళాశాల (స్వయంప్రతిపత్తి), కడప వారి విజయ గాథ










కడప మే 28 కదిలించే వార్త

ప్రాంతీయ విద్యా రంగానికి ఇది ఒక చారిత్రాత్మక విజయమని కడప ప్రభుత్వ పురుషుల కళాశాల (అటానమస్) ప్రిన్సిపాల్ డా. ఎం. రవికుమార్ అన్నారు. 2022-2026 విద్యా సంవత్సరాల మధ్య కడపలోని ప్రభుత్వ పురుషుల కళాశాల (అటానమస్) భౌతికశాస్త్ర విభాగం నుంచి నలుగురు పీహెచ్‌డీ విద్యార్థులు భౌతికశాస్త్రంలో డాక్టరేట్ పట్టాలను పొందారు. భౌతికశాస్త్ర ప్రొఫెసర్, మార్గదర్శి అయిన డా. బి. సుధాకర్ రెడ్డి అంకితభావంతో అందించిన మార్గదర్శకత్వంలో ఈ అద్భుతమైన ఘనత సాధ్యమైంది. అంతర్జాతీయ పరిశోధనా పత్రాలలోని క్లిష్టమైన అంశాలు,శాస్త్రీయ అధ్యయనంలోని వివిధ ఉన్నత మార్గాలపై పీహెచ్‌డీ విద్యార్థులకు చురుకుగా మార్గనిర్దేశం చేస్తూ, విభాగంలో ఒక పటిష్టమైన పరిశోధనా వాతావరణాన్ని నెలకొల్పడంలో డా. బి. సుధాకర్ రెడ్డి కీలక పాత్ర పోషించారు. విద్యార్థి పరిశోధకుల ఈ నిరంతర శ్రేష్ఠతా సాధన, కడప ప్రభుత్వ పురుషుల కళాశాల (అటానమస్)ను జాతీయ అంతర్జాతీయ విద్యా ర్యాంకింగ్‌లలో అగ్రస్థానానికి చేర్చుతూనే ఉంది. విభాగ పరిశోధనా మార్గదర్శి ప్రకారం, డాక్టరేట్ అధ్యయనాల సమయంలో పరిశోధనపై ఆసక్తిని రేకెత్తించడం అనేది, పీహెచ్‌డీ విద్యార్థులను, భవిష్యత్తులో విదేశాలలో పోస్ట్-డాక్టోరల్ ఫెలోషిప్‌లను పొందేందుకు ప్రోత్సహించే ఒక మార్గంగా పనిచేస్తుంది. ఇప్పటి వరకు డాక్టర్ రెడ్డికి ఉన్న విస్తృతమైన అంతర్జాతీయ పరిశోధన సహకారాల నెట్‌వర్క్, డాక్టరేట్ విద్యార్థులను పోస్ట్-డాక్టోరల్ పరిశోధన కోసం విదేశాలకు పంపడానికి వీలు కల్పించింది. గత ఐదు విద్యా సంవత్సరాలుగా (2021-26), భౌతికశాస్త్ర విభాగం సాధించిన విజయాలు స్థిరమైన పురోగతిని సూచిస్తున్నాయి. ఈ విద్యా సంవత్సరాల (2021-2026)లో, ఈ పురోగతి మరింత వేగవంతమైంది. నలుగురు పీహెచ్‌డీ విద్యార్థులు భౌతికశాస్త్రంలో తమ డాక్టరేట్ డిగ్రీని పొందారు. వారు మంచి ఇంపాక్ట్ ఫ్యాక్టర్ కలిగిన, అత్యంత ప్రతిష్టాత్మకమైన స్కోపస్ ఇండెక్స్ జర్నల్స్‌లో 15కు పైగా పరిశోధన పత్రాలను ప్రచురించారు. పోస్ట్-డాక్టోరల్ ఫెలోషిప్‌లను పొందే లక్ష్యంతో, ఎల్ఈ డి , లేజర్, ఆప్టికల్ ఫైబర్ అనువర్తనాల్లోని ప్రకాశవంతమైన పదార్థాల (లూమినేసెంట్ మెటీరియల్స్ ) రంగంపై అసాధారణమైన అంకితభావాన్ని ప్రదర్శిస్తూ, నేరుగా కీలక పరిశోధనా రంగాల్లోకి ప్రవేశించిన డాక్టోరల్ పరిశోధనా విద్యార్థుల బృందంలో గుడూరు మౌలిక, బి. సునీత, జె. సంతోష్ విజిత షేక్ హాజీరా ఉన్నారు. నూతన ఆవిష్కరణలు ఆచరణాత్మక పరిశోధన అనువర్తనాలకు ప్రాధాన్యతనిచ్చే జాతీయ విద్యా విధానానికి, ఈ విభాగం అధునాతన పేటెంట్-ఆధారిత పరిశోధనలపై దృష్టి సారించడం ఒక గొప్ప విజయ గాథగా విద్యా నిపుణులు భావిస్తున్నారు. పిహెచ్.డి. కార్యక్రమంలో జాతీయ అంతర్జాతీయ మేధో సంపత్తిని భద్రపరచడం, దానిని ప్రపంచవ్యాప్త పరిశోధనా వృత్తులకు ఒక సోపానంగా ఉపయోగించుకోవడాన్ని కడప ప్రభుత్వ పురుషుల కళాశాల (అటానమస్) ఒక ప్రధాన సంస్థాగత మైలురాయిగా ప్రశంసిస్తోంది. ఈ కఠినమైన ప్రమాణాల ద్వారా, డాక్టర్ సుధాకర్ రెడ్డి తన విద్యార్థులను ప్రపంచ శాస్త్రీయ వేదికలపై ఆత్మవిశ్వాసంతో పోటీపడేలా తీర్చిదిద్దుతూ, భౌతికశాస్త్ర విభాగాన్ని కడపలో ఉన్నత పరిశోధనలకు ఒక ప్రధాన కేంద్రంగా సుస్థిరపరుస్తున్నారు. ఈ అద్భుతమైన మైలురాయిని గుర్తించి, కళాశాలకు అపారమైన కీర్తిని తెచ్చిపెట్టిన వినూత్న పరిశోధన విద్యార్థులకు వారి పరిశోధన మార్గదర్శి డాక్టర్ బి. సుధాకర్ రెడ్డికి జిసిఎంఎ కడప ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రవికుమార్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రమేష్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

# స్వర్గీయ ఎన్టీఆర్ కు ఘనంగా నివాళులు



కడప మే 28 కదిలించే వార్త

కడప నగరం ఎన్టీఆర్ సర్కిల్ వద్ద ఉన్న స్వర్గీయ ఎన్టీ రామారావు విగ్రహానికి కడప ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రెడ్డప్ప గారి మాధవి రెడ్డి, కడప జిల్లా పార్లమెంటరీ ఉపాధ్యక్షులు డాక్టర్ నజీముద్దీన్ లు పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించి సమాజంలో బడుగు బలహీన వర్గాలకు ఆదరణ కలిగించాడని రెండు రూపాయలకే బియ్యం ఇచ్చి, రైతులకు 50 రూపాయలకే ట్రాన్స్ఫారాలు ఇచ్చి వీఆర్వో ఎమ్మార్వో పోస్టులు సృష్టించి ప్రజల వద్దకు పాలన తీసుకొచ్చారని సమాజ స్థాపనకు అఖంటిత దీక్షతో పనిచేశారని తెలిపారు. అదే బాటలోనే నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా ప్రజల వద్దకు పాలన చెప్పి ప్రతి సమస్యను గడప వద్దకే వచ్చి అధికారులు తీర్చే విధంగా పాలన సాగిస్తున్నారని, సూపర్ శిక్ష పథకాల వలన ప్రజలకు ఎంతో ఆదరణ కలుగుతుందని ముఖ్యంగా ఉచిత బస్సు ప్రయాణ వలన మహిళలకు ఎంతో మేలు జరుగుతుందని, డ్వాక్రా మహిళలకు, విద్యార్థులకు ఉద్యోగస్తులకు ఎంతో ఆదరణ కలుగుతుందని తెలిపారు. పార్లమెంటులో చట్టం కాకముందే మహిళలకు చట్టసభల్లో 33శాతం ప్రవేశపెట్టిన ఏకైక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని ఆమె తెలిపారు. మహానాడు అనేది రాష్ట్రంలో ఒక గొప్ప పండగ వాతావరణం కలిగే విధంగా చేశారని పార్టీ యొక్క విధి విధానాలు ప్రజలకు తెలియజేయడం వలన కార్యకర్తలు అంకితభావంతో పనిచేసే విధంగా స్ఫూర్తిని నింపారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అభిమానులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మహానాడు -- "ప్రజల పండుగ": రాజకీయాల్లో సరికొత్త అధ్యాయం

కడప మే 28 కదిలించే వార్త

తెలుగుదేశం పార్టీ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'మహానాడు రాజకీయ వర్గాల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతోందని క్లస్టర్ శివ శంకర్ రెడ్డి డివిజన్ ఇంచార్జ్ లోమడ చంద్రమోహన్ రెడ్డి, డివిజన్ ఇంచార్జ్ గుంటి రాణి, ఐ ఫైవ్ బాబు ల ఆధ్వర్యంలో కడప నగరం విశ్వేశ్వరయ్య భవనంలో మహానాడు రెండో రోజు ఘనంగా నిర్వహించారన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈసారి 'స్త్రీ శక్తి' థీమ్‌తో నిర్వహిస్తున్న ఈ వేడుక, మహిళా సాధికారతకు అద్దం పడుతోంది. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ మహానాడు వేదికగా చేసిన ప్రకటన రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తోంది. పార్లమెంటులో బిల్లు ఆమోదం పొందినా, పొందకపోయినా.. 2029 సార్వత్రిక ఎన్నికల్లో మహిళలకు 33 శాతం అసెంబ్లీ, లోక్ సభ సీట్లు కేటాయించాలని తీసుకున్న నిర్ణయం చరిత్రాత్మకమన్నారు. టీడీపీ భవిష్యత్తును నడిపించడంలో మహిళలు పురుషులతో సమానంగా అడుగులు వేయాలి. మనకు మరింత మంది మహిళా చట్టసభ సభ్యులు అవసరం" అని నారా లోకేష్ చేసిన పిలుపు మహానాడులో ప్రధానాకర్షణగా నిలిచింది. పార్టీ తీసుకున్న ఈ నిర్ణయం దేశవ్యాప్తంగా ఉన్న రాజకీయ పార్టీలకు మార్గదర్శకంగా నిలుస్తుందని తెలిపారు. మహానాడు కేవలం పార్టీ కార్యక్రమం మాత్రమే కాదని, ఇది తెలుగు



ప్రజలందరి పండుగని ఆయన పేర్కొన్నారు. పొదుపు చర్యల్లో భాగంగా ఈసారి హైబ్రిడ్ విధానంలో నిర్వహిస్తున్న మహానాడుకు కార్యకర్తల నుంచి అనూహ్య స్పందన లభిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో అభిమానులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జూన్ నెల 1వ తేదీ కలెక్టరేట్ వద్ద జరుగు ధర్నాలు జయప్రదం చేయండి

## - ఎం వి సుబ్బారెడ్డి జిల్లా అధ్యక్షులు ఏపీ రైతు సంఘం

కడప మే 28 కదిలించే వార్త

కడప నగరం సిపిఐ కార్యాలయంలోని ఎద్దుల ఈశ్వర్ రెడ్డి హాలు యందు విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది . సమావేశంలో సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా కడప జిల్లా కలెక్టరేట్ వద్ద జూన్ ఒకటవ తారీఖున జరుగు ధర్నా కార్యక్రమాన్ని రైతాంగం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. జూన్ ఒకటో తారీకు నుండి ఖరీఫ్ సీజన్ ప్రారంభం అవుతున్న నేపథ్యంలో ఇప్పటివరకు ప్రభుత్వం ఖరీఫ్ ప్రణాళిక చేపట్టకపోవడం, విత్తన ప్రణాళిక, రుణ ప్రణాళిక ఊసే లేకుండా ఉన్నది. రైతాంగానికి ఖరీఫ్ సీజన్ కు అవసరమైన విత్తనాలు ఎరువులు పురుగుమందులు 90శాతం సబ్సిడీతో అందించాలని అలాగే కల్తీ లేని విత్తనాలు సరఫరా చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు యజమాని తో సంబంధం లేకుండా సొంత డిక్లరేషన్ తీసుకుని గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని వారికి కూడా బ్యాంకు రుణాలు సబ్సిడీతో విత్తనాలు ఎరువులు ఇవ్వాలని వివిఎన్ పల్లి మండలంలో




అడ్వాంటే కంపెనీ వారు సరఫరా చేసిన నకిలీ మొక్కజొన్న విత్తనాల వల్ల నష్టపోయిన రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఈ బాలచంద్రయ్య, జిల్లా కార్యదర్శి టి రామ్మోహన్ రెడ్డి, జిల్లా సమితి సభ్యులు ఎల్ విజయభాస్కర్ రెడ్డి, పకీరప్ప తదితరులు పాల్గొన్నారు.

# కడప ఎన్టీఆర్ విగ్రహం వద్ద అన్నదాన కార్యక్రమం

కడప మే 28 కదిలించే వార్త

తెలుగు ప్రజల అభ్యంత కొర కు తెలుగు దేశం పార్టీని స్థాపించిన స్వర్గీయ నందమూరి తారకరామారావు మే 28వ తేదీన తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా కడప నగర ఎన్టీఆర్ సర్కిల్ నందు అయిన గ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన తర్వాత తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బండి జయశంకర్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కడప నగర ఉపాధ్యక్షులు కొండ సుబ్బయ్య, 47 డివిజన్ నాయకులు కొండ్రెడ్డి జనార్దన్ రెడ్డి, కడప జిల్లా బీసీలు ఉపాధ్యక్షులు నాదెళ్ల దస్తగిరి పాల్గొని పేదలకు మహిళలకు, వికలాంగులకు, వృద్ధులకు, భారీగా వచ్చిన పేదలకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఆ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వర్గీయ ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీలో గతంలో ఆయన అభిమానులకు పార్టీ సేవ చేసిన కార్యకర్తలకు తగు గుర్తింపు ఇచ్చే వారిని ప్రస్తుతం తెలుగుదేశం పార్టీలో ధనకులకే అగ్రస్థానం ఇస్తున్నారని పార్టీకి సేవ చేసిన కార్యకర్తలను అభిమానులుకు మర్చిపోవడం చాలా బాధాకరమైన విషయమని వారు అన్నారు. రాబోవు కార్పొరేషన్ ఎన్నికల్లోనైనా పార్టీకి సేవలు అందించిన అభిమానులకు కార్యకర్తలకు గుర్తింపు ఇస్తూ వారికి కార్పొరేటర్ టికెట్లను ఇవ్వాల్సిందిగా వారు తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నక్కల శివరాం, ప్రముఖ న్యాయ వాదులు. ఎల్ శివ శంకర్ రెడ్డి, ఐ టి డి పి మాజీ సిటీ అధ్యక్షులు డాక్టర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.




# త్యాగానికి ప్రతీక బక్రీద్

కడప మే 28 కదిలించే వార్త

బక్రీద్ పండుగను పురస్కరించుకొని కడపనగరంలోని బిల్డప్ వద్ద ఉన్న ఈద్గాలో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పెద్దదర్గా పీఠాధిపతి పీరుల్లా హుసేనీ తో టిడిపి మైనార్టీ నాయకులు అమీర్ బాబు ప్రార్థనల్లో పాల్గొన్నారు. "ఈద్ ముబారక్" అని శుభాకాంక్షలు చెప్పు కున్నారు. ఇళ్లలో షీర్ ఖుర్మా, మటన్ బిర్యానీ వంటి ప్రత్యేక వంటకాలు తయారుచేసి, బంధువులు స్నేహితులతో పంచుకుంటారు. బక్రీద్ అనేది కేవలం జంతు బలి మాత్రమే కాకుండా, మన లోని అహంకారం, స్వార్థం, చెడు ఆలోచన లను త్యాగం చేయాలనే గొప్ప సందేశాన్ని ఇస్తుందని తెలిపారు. బక్రీద్ (ఈద్-ఉల్-అధా) అనేది ముస్లింలు అత్యంత పవిత్రంగా జరుపుకునే త్యాగాల పండుగ. అల్లా ఆజ్ఞ మేరకు ఇబ్రహీం ప్రవక్త తన కుమారుడైన ఇస్మాయిల్ ను బలి ఇవ్వడానికి సిద్ధపడిన త్యాగనిరతిని స్మరిస్తూ ఈ పండుగను జరుపు కుంటారు. పండుగ రోజున మేక, గొర్రె లేదా ఒంటెను ఖుర్బానీ (బలి) ఇస్తారు. ఖుర్బానీ చేసిన మాంసాన్ని మూడు సమభాగాలుగా చేస్తారు. ఒక భాగం కుటుంబానికి, మరో భాగం బంధు మిత్రులకు, మూడో భాగం పేదలకు దానం చేస్తారు. విశ్వాసం, త్యాగం, కరుణ, దైవభక్తి, ఐక్యతకు ప్రతీకగా నిలిచే బక్రీద్ రోజున ఈద్గాలు, మసీదు లలో ప్రార్థనలు నిర్వహించారు. కడప నగరంలోని ముస్లిం సోదరులు కొత్తదుస్తులు ధరించి ప్రత్యేక నమాజ్లు ఆచరించారు. ఈద్గా వద్ద పీఠాధిపతి ప్రపంచంలో అన్ని ప్రాంతాల లో శాంతి, సుభిక్షం నెలకొనాలని అల్లాహ్ ను ప్రార్థిం చారు. బక్రీద్ పండుగ త్యాగానికి, సేవాభా వానికి ప్రతీక అని తెలిపారు. పేదలను ఆదుకోవడం, అవస రంలో ఉన్నవారికి సహాయం చేయడం ఈ పండుగ యొక్క అసలైన సందేశమని చెప్పారు. ప్రేమ, శాంతి, సోదరభావంతో జీవిస్తూ సమాజంలో ఐక్యతను పెంపొందించాలని సూచించారు. బక్రీద్ మనిషిలో దైవభక్తిని పెంచి, మానవత్వం వైపు నడిపించే పవిత్ర పండుగ అన్నారు. అనంతరం



ముస్లిం సోదరులు ఒకరినొకరు ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. చిన్నారులు, యు వకులు, పెద్దలు అందరూ కలిసి ఆనందోత్సాహాలతో పండు గ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ ప్రార్థనా కార్యక్ర మంలో ఎమ్మెల్యే మాధవిరెడ్డి కుమారుడు రెడ్డప్పగారి శ్రావణ్ రాజ్ రెడ్డి, నగర టిడిపి అధ్యక్షులుమన్సూర్ అలీ ఖాను పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈద్గా మైదానంలో ఎలాంటి గొడవలు జరగకుండా ప్రశాంత వాతావర ణంలో నమాజు చదువు కునేందుకు పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ఘనంగా భక్తి శ్రద్ధలతో బక్రీద్ పండుగ


కమలాపురం కదిలించే వార్త (మే28)

ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో బక్రీద్ పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. గురువారం కమలాపురం పట్టణంతో పాటు మండల పరిధిలోని జీవంపేట, పెద్దచెప్పలి, చిన్నచెప్పలి, పంది ళ్లపల్లె, కోగటం, మొలకవారి పల్లె, విభరాపురం, గంగవరం, అప్పాయపల్లె, సి.గోపులాపురం తదితర గ్రామాలలో బక్రీద్ పండుగ వేడుకలను ముస్లిం సోదరులు కుటుంబ సభ్యులతో కలసి ఘనంగా నిర్వహించుకున్నారు. పట్టణానికి చెందిన ముస్లిం సోదరులు నూతన సాంప్రదాయ దుస్తులు ధరించి అత్తర్, సుర్మా పెట్టుకొని స్థానిక ఈద్గా మైదానానికి చేరుకున్నారు. రెండు రకాతుల ప్రత్యేక నమాజ్ సామూహికంగా ఆచరించారు. ప్రభుత్వ ఖాజీ సయ్యద్ జాహిద్ హుసేన్ నమాజ్ చదివించారు. మరో ప్రభుత్వ ఖాజీ సయ్యద్ నాసీర్ హుసేని బక్రీద్ పండుగ ప్రత్యేకతను, విశిష్టతను బయాన్ రూపంలో వివరించారు. అర్హత ఉన్న ప్రతి ముస్లిం ఖుర్బాని ఇవ్వాలని ఆయన సందేశం ఇచ్చారు. ఖుర్బాని ఇచ్చిన మాంసాన్ని మూడు భాగాలు చేయాలని, ఒక భాగం పేదలకు, ఒక భాగం సొంతానికి, మరో భాగం బంధువులకు పంచి పెట్టాలని సూచించారు. అనంతరం యుద్ధాలు ఆగిపోవాలని ప్రపంచ శాంతి కోసం జాహిద్ హుసేన్ దువా చేశారు. అనంతరం ముస్లిం సోదరులు ఒకరి కొకరు ఆలింగనం చేసుకొని ఈద్ ముబారక్ తెలుపుకున్నారు. అలాగే దర్గా మస్జిద్లో పీఠాధిపతి హజ్రత్ ఫైజల్ గఫార్ షా ఖాది ఆదయంలో ముస్లిం సోదరులు ప్రత్యేక సమాజ్ ఆచరించారు. ఖాద్రి ఆధ్వర్యంలో ముస్లిం సోదరులు ప్రత్యేక నమాజ్ ఆచరించారు. అంతకు ముందు పీఠాధిపతి భక్తులకు సందేశం అందించారు. భక్తులంతా పీఠాధిపతికి ఈద్ ముబారక్ తెలిపారు. అలాగే స్థానిక రైల్వే గేటు సమీపంలో నూతనంగా



ఏర్పాటు చేసిన ఈద్గా మైదానంలో ముస్లిం సోదరులు ప్రత్యేక నమాజ్ ఆచరించారు. ఈ బక్రీద్ పండగ కార్యక్రమం లో ముస్లిం పెద్దలు, సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# కమల్ అమృత్ వాణి-149



గురుసేవారతో నిత్యం విద్యాఫలమవాప్నుయాత్ ।
అవినీతస్య శిష్యస్య జ్ఞానం దూరే నివర్తతే ॥
తాత్పర్యం.
గురువులను గౌరవించే విద్యార్థి జ్ఞానాన్ని పొందుతాడు.
వినయం విద్యకు ద్వారం.
వినయం లేని చోట జ్ఞానం ఎప్పటికీ నిలవదు.గురువు జీవన మార్గదర్శి.అతని బోధనలు జీవితాన్ని మార్చగలవు.శ్రద్ధతో నేర్చుకోవాలి.గురుభక్తి గౌరవాన్ని పెంచుతుంది.
గురుసేవే జ్ఞానసిద్ధికి మార్గం.
-- కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'

## 90 రోజులు గడిచినా న్యాయం శూన్యం..! --- గిరిజన అధికారిపై దాడి ఘటనలో జాతీయ ఎస్టీ కమిషన్ జోక్యం రాష్ట్ర యంత్రాంగ వైఫల్యానికి నిదర్శనం "

### - ఉమ్మడి కడప జిల్లా ప్రభుత్వ కళాశాలల ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు చెప్పలి రాజారావు



కడప మే 28 కదిలించే వార్తఈ సంవత్సరం ఫిబ్రవరి మార్చి నెలల్లో నిర్వహించబడిన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల సందర్భంగా పెండ్లిమర్రి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డిపార్ట్మెంటల్ ఆఫీసర్‌గా విధులు నిర్వహించిన కడప పంద్రా కోటేశ్వరమ్మ ఎయిడెడ్ జూనియర్ కళాశాల సివిక్స్ అధ్యాపకులు భూత లింగేశ్వర్ విధుల్లో చేరిన నాటి నుంచే కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి ఇందిరా చేత కులపరమైన వివక్ష, అవమానాలు, మానసిక వేధింపులు ఎదుర్కొన్నారని, అంతేకాక 2026 ఫిబ్రవరి 26వ తేదీన భౌతిక దాడికి కూడా గురయ్యారని ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించిందని ఉమ్మడి కడప జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాలల ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాజారావు పేర్కొన్నాడు. గురువారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఒక గిరిజన ఉద్యోగి తన విధులను నిర్వర్తిస్తున్న సమయంలోనే ఇలాంటి అవమానకర పరిస్థితులను ఎదుర్కోవడం అత్యంత బాధాకరమని, రాజ్యాంగం కల్పించిన హక్కులు, రక్షణలపై ఇది బహిరంగ దాడి వంటిదని కడప ఉమ్మడి జిల్లా ప్రభుత్వ కళాశాలల ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు చెప్పలి రాజారావు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ఘటనపై బాధితుడు భూత లింగేశ్వర్, ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం పలుమార్లు జిల్లా, జోనల్ మరియు రాష్ట్రస్థాయి విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదులు సమర్పించినప్పటికీ, ఇప్పటివరకు ఎటువంటి స్పష్టమైన శాఖాపరమైన లేదా క్రమశిక్షణా చర్యలు చేపట్టకపోవడం తీవ్ర నిరాశకు గురిచేస్తోందన్నారు. సంఘటన జరిగి 90 రోజులకు పైగా గడిచినా బాధ్యులపై చర్యలు లేకపోవడం అధికార యంత్రాంగ నిర్లక్ష్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. సంఘం ప్రధాన డిమాండ్లుప్రిన్సిపాల్ శ్రీమతి ఇందిరాపై వెంటనే క్రమశిక్షణా చర్యలు చేపట్టాలి. ఆయన తక్షణమే సస్పెండ్ చేసి ఆమెపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి.ఘటనపై స్వతంత్ర ఉన్నతస్థాయి విచారణ కమిటీ ఏర్పాటు చేయాలి.బాధితుడు భూత లింగేశ్వర్‌కు భద్రత, న్యాయ పరిరక్షణ కల్పించాలి.ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులపై వివక్ష చూపే అధికారులపై కఠిన చర్యలు తీసుకునే విధానాన్ని ప్రభుత్వం అమలు చేయాలి.చర్యలు తీసుకోవడంలో విఫలమైన జిల్లా, జోనల్ మరియు రాష్ట్రస్థాయి అధికారుల పాత్రపై కూడా జాతీయ ఎస్టీ కమిషన్ విచారణ జరపాలి. చివరిగా, "దళిత, గిరిజన ఉద్యోగుల గౌరవాన్ని కాపాడటం అంటే రాజ్యాంగ విలువలను కాపాడటమే" అని జిల్లా అధ్యక్షుడు చెప్పలి రాజారావు తమ భావాలను వ్యక్తం చేశారు.

## మురుగునీటి కాలువల్లో చెత్త, వ్యర్థాలు వేయకండి.

### - కమిషనర్ ఎఫ్ఏ.సి. శారదా దేవి



తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 28 మే

తిరుపతి రూరల్ కాలువల్లో చెత్త, వ్యర్థాలు వేయకుండా శుభ్రంగా ఉంచాలని నగరపాలక సంస్థ కమిషనర్ (ఎఫ్.ఏ.సి.) శారదా దేవి ప్రజలకు సూచించారు. ఆపరేషన్ క్లీన్ స్వీప్ లో భాగంగా గురువారం ఉదయం చెన్నారెడ్డి కాలనీ, అంబేద్కర్ కాలనీ, ఎన్.జి.ఓ.కాలనీ తదితర ప్రాంతాల్లో పారిశుధ్య పనులను పరిశీలించారు. భూగర్భ డ్రైనేజి మరమ్మతులు చేయాలని, పాడై పోయిన రోడ్లను బాగు చేయాలని కోరారు కాలువల్లో చెత్తచెదారం వేయడం వలన చెత్త పేరుకుపోయి మురుగునీరు రోడ్లపైకి వస్తున్నాయని తెలిపారు. అలాగే ఎక్కడపడితే అక్కడ చెత్త కవర్లలో కట్టి పడేస్తున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరూ తడి, పొడి చెత్త వేరు చేసి మున్సిపల్ వాహనం వచ్చినప్పుడు ఇవ్వాలని కమిషనర్ కోరారు. ఇలా చేయడం వలన నగరం శుభ్రంగా ఉండడమే కాకుండా రోగాలు వచ్చే అవకాశం తగ్గుతుందని తెలిపారు. చెత్తను వేరు చేసి మునిసిపల్ సిబ్బందికి ఇచ్చి నగర శుభ్రతకు సహకరించాలని పిలుపునిచ్చారు. నగరంలో పాడై పోయిన అంతర్గత రోడ్లను మరమ్మత్తులు చేయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, హెల్త్ ఆఫీసర్ యువ అన్వేష్, డీ.ఈ.లు రమణ, శిల్ప, శానిటేషన్ సూపర్వైజర్ చెంచయ్య మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు ఎన్టీఆర్‌కు ఘన నివాళులు.



తిరుపతి రూరల్ కదిలించే వార్త 28 మేతిరుపతి నగరంలో నందమూరి తారక రామారావు 103వ జయంతి వేడుకలను రాయలసీమ రంగస్థలి కళాకారులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపినాథ్ రెడ్డి మాట్లాడుతూ, తెలుగు జాతి గర్వకారణమైన ఎన్టీఆర్ కేవలం సినీ నటుడే కాకుండా ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానుభావుడని కొనియాడారు. పురాణ పాత్రలకు ప్రాణం పోసిన మహానటుడిగా, తెలుగు సంస్కృతి వైభవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన కళాతపస్విగా ఎన్టీఆర్ చిరస్మరణీయులని పేర్కొన్నారు."శ్రీరాముడు, శ్రీకృష్ణుడు, కర్ణుడు వంటి పాత్రల్లో ఎన్టీఆర్ నటన ప్రేక్షకులను భక్తి భావంలో ముంచెత్తింది. ఆయన సంభాషణ శైలి, వ్యక్తిత్వం, ప్రజల పట్ల చూపిన సేవాభావం నేటి తరానికి ఆదర్శమన్నారు.తెలుగు ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహానేత ఎన్టీఆర్" అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రంగస్థలి కళాకారులు చెన్నూరు సుబ్రహ్మణ్యం, ఎం గురునాథ నాయుడు, మిట్టపల్లి బ్రహ్మానంద రెడ్డి, డీఎంకే గణేష్ రాయల్, సాంబోల హరినాథ్, సుబ్రహ్మణ్యం రెడ్డి, కే ఎన్ రాజా, బ్రహ్మానంద రెడ్డి, కస్పా పద్మనాభం, మాజీ కౌన్సిలర్ జనార్దన్ రెడ్డి, లోక ప్రభాకర్ నాయుడు, పురోహితుడుసురేష్ స్వామి, పొన్నాల జేజిరెడ్డి, ముని కృష్ణయ్య, ఆర్ ఎం ఎస్ భాస్కర్, చంద్రబాబు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# కమలాపురంలో విజయవంతంగా ముగిసిన మహానాడు





**కమలాపురం కదిలించే వార్త (మే 28)** కమలాపురం మండల పరిధిలోని రామచంద్రాపురం గ్రామ సమీపంలో అమరావతి కళ్యాణ మండపంలో గురువారం రెండవ రోజు మహానాడు వేడుకలు విజయవంతంగా ముగిసింది ఈ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ మహానాడు కార్యక్రమానికి రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్త నరసింహారెడ్డి, మరియు రాష్ట్ర కార్య నిర్వాహక శాఖ కార్యదర్శి పత్తి హిమబిందు ముఖ్య అతిథులుగాహాజరయ్యారు. ముందుగా ఎన్టీఆర్ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన పార్టీ నాయకులతో కార్యకర్తలతో అభివాదం చేస్తూ ఆప్యాయంగా పలకరించారు. కమలాపురం మండల పరిధిలోని అన్ని గ్రామాల క్లస్టర్ యూనిట్ సభ్యులతోపాటు టిడిపి కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించిగతంలో మహా నాడు కార్యక్రమాన్ని కార్యకర్తలు నాయకులు కలిసి ఘనంగా నిర్వహించేవారు అయితే ఈ సంవత్సరం ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు అధిక ఖర్చు బాగా తగ్గించేందుకు పర్సువల్ మహానాడు కార్యక్రమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జిలు గ్రామ కమిటీ సభ్యులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు ఈ సందర్భంగా నారా లోకేష్ మరియు టిడిపి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని పార్టీ నమ్ముకున్న ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని ఇది మీ ప్రభుత్వం అని ఇందులో మీరే నాయకులని పార్టీ కార్యకర్తలను అని అన్నారు. ఈ రెండు రోజులు మహానాడు ను విజయవంతం చేసినందుకు మండల నాయకులకు అభిమానులకు కార్యకర్తలకు రాష్ట్ర ఉపాధ్య క్షులు పుత్త ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు, అభి మానులు తదితరులు పాల్గొన్నారు

# స్వర్గీయ ఎన్టీఆర్ తెలుగు భాషోద్ధారకుడు.

### - చంద్రబాబు తెలుగు భాష విధ్వంసకుడు.

### - డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి.



**వేంపల్లె కదిలించే వార్త మే 28**

స్వర్గీయ ఎన్టీఆర్ తెలుగు భాషోద్ధారకుడని, తెలుగుజాతి ఆత్మగౌరవానికి ప్రతీక అని,అందుకోసమే ఆయన రాజకీయ పార్టీని స్థాపించాడని,ఆ పార్టీకి తెలుగుదేశం అని పేరు పెట్టాడని రాజ్యసభ మాజీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు. గురువారం వేంపల్లి లో స్వర్గీయ ఎన్టీఆర్ 103వ వర్ధంతిని తులసి రెడ్డి దంపతులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ ఎన్టీఆర్ కారణజన్ముడు, యుగపురుషుడు అని కీర్తించారు. తెలుగు భాష గొప్పతనాన్ని ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పాలని, తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని కాపాడాలని సినిమా రంగాన్ని వదులుకొని రాజకీయాలలో ప్రవేశించి తెలుగుదేశం రాజకీయ పార్టీని స్థాపించాడన్నారు. ఆయన జీవితాంతం తెలుగు భాష కోసం,తెలుగు జాతి కోసం కృషి చేశారన్నారు. కానీ ప్రస్తుతం చంద్రబాబు నేతృత్వంలో తెలుగుదేశం పార్టీలో ఆ స్ఫూర్తి ఏమాత్రం లేదని తులసి రెడ్డి ధ్వజమెత్తారు. పాఠశాల విద్యలో తెలుగు మాధ్యమాన్ని రద్దు చేస్తూ గత వైకాపా ప్రభుత్వం జీవో 85 జారీ చేయడం ఒక చారిత్రిక తప్పిదం. ప్రస్తుతం చంద్రబాబు ప్రభుత్వం అదే విధానాన్ని కొనసాగించడం మరింత చారిత్రిక తప్పిదం.2026 పదవ తరగతి పరీక్షల్లో తొలి భాషా ప్రభుత్వ రాష్ట్రంగా ఏర్పడిన ఆంధ్ర ప్రదేశ్ లో, తెలుగుదేశం పాలనలో 95 శాతం మంది విద్యార్థులు ఆంగ్ల మాధ్యమంలో పరీక్షలు రాశారు.మిగతా ఐదు శాతం మంది ఉర్దూ, సంస్కృతం, కన్నడ,తమిళ్, ఒరియా,తెలుగు మాధ్యమాల్లో పరీక్షలు రాశారు. దీనిని బట్టి తెలుగుదేశం పాలనలో ఆంధ్రప్రదేశ్లో తెలుగు భాష దుస్థితి ఏమిటో స్పష్టంగా అర్థం అవుతుంది . దీనికోసమేనా ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించింది అని తులసి రెడ్డి చంద్రబాబును సూటిగా ప్రశ్నించారు. ఇప్పటికైనా చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వానికి తెలుగు భాష పట్ల,తెలుగు జాతి పట్ల,ఎన్టీఆర్ పట్ల ఏమాత్రం ప్రేమ, గౌరవం ఉన్నా వెంటనే జగన్ ప్రభుత్వం జారీ చేసిన జీవో 85ను రద్దు చేయాలని,పాఠశాల విద్యలో, కనీసం ప్రాథమిక విద్యలో అటు ప్రభుత్వ పాఠశాలల్లో,ఇటు ప్రైవేట్ పాఠశాలల్లో తెలుగు మాధ్యమాన్ని తప్పనిసరి చేయాలని తులసి రెడ్డి కూటమి ప్రభుత్వాన్ని కి విజ్ఞప్తి చేశారు. తెలుగు గంగ, గాలేరు నగరి,హంద్రీనీవా ప్రాజెక్టులు స్వర్గీయ ఎన్టీఆర్ మానస పుత్రికలు.నాలుగు దశాబ్దాలు అయినా అవి ఇంకా పూర్తి కాకపోవడం శోచనీయం. ఇందులో సింహభాగం కాంగ్రెస్ పాలనలో పూర్తి చేయడం జరిగింది . మిగిలిపోయిన పనులను త్వరగా పూర్తిచేసి ఎన్టీఆర్ కన్న కలను నిజం చేయాలని తులసిరెడ్డి కోరారు. 2029 సార్వత్రిక అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ పరంగా 33 శాతం స్థానాలు మహిళలకు కేటాయిస్తామని తెలుగుదేశం పార్టీ మహానాడులో తీర్మానించడం హర్షనీయం. గాలికి పోయే పేలపిండి కృష్ణార్పణం అన్నట్లు ఉంది తెలుగుదేశం పార్టీ వాలకం అనే తులసి రెడ్డి ఎద్దేవా చేశారు.మహిళా రిజర్వేషన్ చట్టం ఎలాగూ వస్తుంది అన్న ఉద్దేశంతో ఈ తీర్మానం పెట్టినట్లు ఉందని తులసి రెడ్డి అన్నారు. మహిళా సాధికారిత పట్ల తెలుగుదేశం పార్టీకి శతశుద్ధి ఉంటే ఆడబిడ్డ నిధి కింద 19-59 సంవత్సరాల మధ్య వయసు ఉన్న ప్రతి ఆడబిడ్డకు నెలకు రు 1500 రూపాయలు ఆర్థిక సహాయం చేస్తామని సూపర్ సిక్స్ హామీలలో చెప్పడం జరిగింది. కానీ ఇప్పటివరకు అమలు కాలేదు.జూన్ 1వ తేదీ నుంచి ఈ పథకాన్ని అమలు చేయాలని తులసి రెడ్డి డిమాండ్ చేశారు. ఒక్కొక్క డ్వాక్రా సంఘానికి 10 లక్షల రూపాయల వరకు వడ్డీ లేని రుణాలు అమలు చేస్తామని తెలుగుదేశం పార్టీ హామీ ఇవ్వడం జరిగింది. కానీ గత రెండు సంవత్సరాలుగా ఇది అమలు కావడం లేదు.పెండింగ్ వడ్డీ బకాయిలను చెల్లించి ఈ పథకాన్ని వెంటనే అమలు చేయాలి. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల కోసం బంగారు తల్లి పథకాన్ని, అమ్మ హస్తం పథకాన్ని అమలు చేయడం జరిగింది . తర్వాత వచ్చిన టిడిపి, వైకాపా, కూటమి ప్రభుత్వాలు ఈ పథకాలను రద్దు చేయడం జరిగింది . మహిళా సాధికారత పట్ల తెలుగుదేశం పార్టీకి చిత్తశుద్ధి ఉంటే పై పథకాలను వెంటనే అమలు చేయాలని తులసి రెడ్డి కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్ష పదవి లేదా ముఖ్యమంత్రి పదవిలో ఒకదానిని కుటుంబేతర మహిళలకు కేటాయించాలని తులసి రెడ్డి సవాల్ చేశారు. స్వర్గీయ ఎన్టీఆర్ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శం,అనుసరణీయం, స్ఫూర్తిదాయకం, మార్గదర్శకం అని తులసిరెడ్డి కొనియాడారు. బక్రీద్ శుభాకాంక్షలు. బక్రీద్ పండుగ త్యాగానికి ప్రతీక. దైవం పట్ల మానవునికి ఉన్న భక్తికి, విశ్వాసానికి సంకేతం. బక్రీద్ పండుగ సందర్భంగా తులసి రెడ్డి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

# ఆకట్టుకున్న నృత్య ప్రదర్శన.

**పులివెందుల కదిలించే వార్త మే 28**




పులివెందుల శిల్పారామం నందు బక్రీద్ సందర్భంగా ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా బక్రీద్ పండగ పురస్కరించుకొని గురువారం మాస్టర్ శ్రావణ్, ఎస్.కె ఫిలిమ్స్ స్టూడియో పులివెందుల వారి విద్యార్థులుచే నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకు న్నాయి. అలాగే ప్రాంగణమంతా సందడిగా మారింది, వినాయక వినాయక, మామా బంగారం, మహా ప్రాణదీపం, సంక్రాంతి, గోదారి గట్టుమీద, పరదేశి,పెరుగుల్ల పెద్దిరెడ్డి, మొదలగు పాటలకు చిన్నారులు నృత్యం చేసి ఆకట్టుకు న్నారు, ప్రేక్షకులు చిన్నారులను కరతాల ధ్వనులతో ప్రోత్స హించి అభినందించారు,ఈ కార్యక్రమం ఏర్పాట్లను శిల్పా రామం పరిపాలన అధికారి టి విశ్వనాథ్ రెడ్డి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ బి సుబ్బారావు మరియు ఎం




ఇస్మాయిల్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## సాకం మల్లమ్మకు శ్రద్ధాంజలి ఘటించిన తులసి రెడ్డి.



వేంపల్లె కదిలించే వార్త మే 28

వేంపల్లి మండలం ముసల్ రెడ్డి గారి పల్లెకు చెందిన శ్రీమతి సాకం మల్లమ్మ అనారోగ్యంతో బుధవారం స్వర్గస్తురాలయ్యారు.ఈ విషయం తెలిసిన రాజ్యసభ మాజీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథరెడ్డి,ఉత్తన్న, ఐచర్ రమణ గురువారం ముసలిరెడ్డిగారి పల్లె లో మల్లమ్మ భౌతిక కాయానికి శ్రద్ధాంజలి ఘటించారు. మల్లమ్మ పవిత్ర ఆత్మకు ప్రశాంతిని ప్రసాదించాలని పరమేశ్వరుని ప్రార్థించారు. మల్లమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## పేకాట శిబిరంపై పోలీసుల దాడి

### - ఎస్సై ఘన మద్దిలేటి

తొండూరు క్రైమ్ కదిలించే వార్త మే 28

తొండూరు మండల పరిధిలోని ఇనగలూరు గ్రామ సమీపంలో ముళ్లపొదల్లో పేకాట ఆడుతున్న ఐదుగురు జూదరులను గురువారం సాయంత్రం అరెస్ట్ చేసినట్లు ఎస్సై ఘన మద్దిలేటి తెలిపారు. పోలీసులకు అందిన పక్కా సమాచారంతో ఎస్సై ఆధ్వర్యంలో సిబ్బంది ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ,4200 నగదు,పేకాట ముక్కలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై వెల్లడించారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై ఘన మద్దిలేటి హెచ్చరించారు. ప్రజలు ఇలాంటి విషయాలపై సమాచారం ఉంటే వెంటనే 9121100617 పోలీసులకు తెలియజేయాలని కోరారు.

## సంపద సృష్టి చాలా ఈజీ.. అపర కుబేరుడు చెప్పిన 5 రూల్స్..!

ప్రపంచ ప్రఖ్యాత పెట్టుబడిదారుడు, అపర కుబేరుడు వారెన్ బఫెట్ విజయానికి కారణమైన ఐదు కీలక ఇన్వెస్ట్‌మెంట్ సూత్రాలు నేటికీ పెట్టుబడిదారులకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయి. మార్కెట్ రేపు ఎలా ఉండబోతుందన్న అంశంపై ఎక్కువ ఆలోచన చేయకుండా మంచి కంపెనీలను ఎంచుకోవడంపై దృష్టిసారించాలని ఆయన సూచిస్తున్నారు. అలాగే దీర్ఘకాలిక దృష్టితో పెట్టుబడులు పెట్టడం, చక్రవడ్డీ శక్తిని ఉపయోగించుకోవడం వంటి నియమాలను పాటిస్తే సంపద సృష్టి సులభమవుతుందని నిపుణులు చెబుతున్నారు. సంపద సృష్టితో ఆర్థిక స్వేచ్ఛ సాధించాలని కలలుగనే ప్రతి ఒక్కరూ ఈ సూత్రాలను తెలుసుకోవడం అవసరం. ప్రపంచంలో అత్యంత విజయవంతమైన పెట్టుబడిదారుల్లో ఒకరైన వారెన్ బఫెట్ పేరు తెలియని వారు ఉండరు. దశాబ్దాలుగా స్టాక్ మార్కెట్లో అద్భుతమైన విజయాలను సాధించిన ఆయన పెట్టుబడి సూత్రాలు నేటికీ లక్షలాది మంది ఇన్వెస్టర్లకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయి. దీర్ఘకాలంలో స్థిరమైన సంపదను సృష్టించాలంటే అపర కుబేరుడైన వారెన్ బఫెట్ సూచించిన ఐదు ముఖ్యమైన నియమాలను అర్థం చేసుకోవడం అవసరం.

## బక్రీద్ పర్వదినం వేళ... జిల్లా వ్యాప్తంగా పటిష్ట పోలీసు బందోబస్తు

### - జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ IPS






అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, మే 28 :

బక్రీద్ పండుగ పురస్కరించుకుని జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ గారి ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీసులు ఈరోజు పటిష్ట బందోబస్తు నిర్వహించారు. మసీదులు, ప్రార్థనా స్థలాలు, ఆయా పరిసరాల్లో పోలీసులు నిఘా పెంచారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట భద్రతా చర్యలు తీసుకున్నారు. అనుమానాస్పద వ్యక్తులు ఆయా పరిసరాలలో సంచరించకుండా మరియు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా పోలీసులు చర్యలు చేపట్టారు. బక్రీద్ సందర్భంగా ప్రజల రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణకు పటిష్టమైన చర్యలు తీసుకుని ప్రజలకు అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్‌ను సులభతరం చేశారు.

## వర్చువల్ మహానాడుకు రూ.1,01,016 విరాళం ఇచ్చిన అనంతపురం జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు

### - ప్రత్యేకంగా అభినందించిన పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు




అనంతపురం, కదిలించే వార్త, మే 28 :

తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే మహానాడు కార్యక్రమానికి అనంతపురం జిల్లా టిడిపి అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు రూ.1,01,016 విరాళాన్ని ప్రకటించారు. వర్చువల్ విధానంలో నిర్వహించిన మహానాడు రెండవ రోజు కార్యక్రమంలో ఈ విరాళాన్ని పార్టీకి అందజేస్తున్నట్లు ప్రకటించారు. తెలుగుదేశం పార్టీకి మహానాడు కేవలం వార్షిక సమావేశం మాత్రమే కాకుండా పార్టీ సిద్ధాంతాలు, భవిష్యత్ కార్యాచరణ, ప్రజా సంక్షేమ దిశగా నిర్ణయాలు తీసుకునే మహత్తర వేదికగా గుర్తింపు పొందింది. ప్రతి ఏడాది లక్షలాది మంది కార్యకర్తల సమక్షంలో నిర్వహించే మహానాడులో భాగంగా పార్టీ విరాళాల సేకరణ కూడా జరుగుతుంటుంది. ఈసారి వర్చువల్ విధానంలో రెండు రోజుల పాటు మహానాడు కార్యక్రమాలు నిర్వహించబడినప్పటికీ, రాష్ట్ర వ్యాప్తంగా నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొని పార్టీకి తమవంతు సహకారం అందించారు. ఈ క్రమంలో అనంతపురం జిల్లా టిడిపి అధ్యక్షుడు పూల నాగరాజు రూ.1,01,016 విరాళం ప్రకటించి పార్టీ పట్ల తన నిబద్ధతను చాటుకున్నారు. మహానాడు సభా వేదికపై పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు స్వయంగా పూల నాగరాజు పేరు ప్రస్తావించి ప్రత్యేకంగా అభినందించారు.

## మాట నిలుపుకున్న పత్తి చంద్రశేఖర్..

### - జనసేన కార్యకర్త కుటుంబానికి అండగా నిలిచిన వైనం..

### - విద్య కోసం రూ. 25 వేలు చెక్ అందజేత..




అనంతపురం, కదిలించే వార్త, మే 28 : జనసేన అధినేత, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో ఒక పూట కడుపు నింపే అన్నదానం కన్నా.. జీవితాంతం భవిష్యత్తును ఇచ్చే విద్యాదానం ఎంతో గొప్పదని జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్ ఇచ్చిన మాటని నిలుపుకున్నారు. గత రెండు నెలల క్రితం పుట్టపర్తి నియోజకవర్గం ఓ డి సి మండల జనసేన పార్టీ కార్యకర్త మిట్టపల్లి ప్రసాద్ అనారోగ్యంతో మరణించారు. ఆ సమయంలో కుటుంబాన్ని ఓదార్చిన పత్తి చంద్రశేఖర్ మృతుడు ప్రసాద్ కొడుకు ఓంకార్ కు విద్య విషయంలో అండగా నిలుస్తానని ప్రసాద్ భార్యకు హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు గురువారం అనంతపురం రాంనగర్ కార్యాలయంలో ఓంకార్ ను పిలిచి రూ. 25 వేలు విలువచేసే చెక్ అందజేశారు. తమ అధినేత పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో జనసేన పార్టీ కార్యకర్తలకు ఎప్పుడు అందుబాటులో ఉండడమే కాకుండా వారికి అండగా కూడా నిలుస్తామని పత్తి చంద్రశేఖర్ పునరుద్ఘాటించారు. విద్య కోసం తనకు ఇంత సహాయం చేసిన పత్తి చంద్రశేఖర్ కు ఓంకార్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ అంకె ఈశ్వర్, పుట్టపర్తి నియోజకవర్గ నాయకులు గూడ సోము , కెంపుల జనార్ధన్ , తోట అనిల్ కుమార్ , సూరి , మహేష్ , సాయి , అరెప్పా గారి హరి , శ్యాంసుందర్ , నరేంద్ర , పవన్ తదితరు లు పాల్గొన్నారు.

## మహానాడు ద్వారా ప్రజా సంక్షేమం, అభివృద్ధే టీడీపీ లక్ష్యం..

## జోనల్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ రెడ్డి, టిడిపి జిల్లా అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు

### - గుత్తి, కల్లూరులలో వర్చువల్ ద్వారా మహానాడు కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు





**అనంతపురం, కదిలించే వార్త, మే 28 :** తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో వర్చువల్ విధానంలో నిర్వహిస్తున్న రెండవ రోజు మహానాడు కార్యక్రమాలు అనంతపురం జిల్లాలో ఉత్సాహంగా కొనసాగాయి. గుంతకల్ నియోజకవర్గం గుత్తి మండలం తొండపాడు గ్రామంలో నిర్వహించిన మహానాడు కార్యక్రమంలో అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ శ్రీ పూల నాగరాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, గుత్తి మండల టిడిపి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్, టిడిపి నాయకులు పాల్గొన్నారు. సింగనమల నియోజకవర్గం గార్లదిన్నె మండలం కల్లూరు గ్రామంలో నిర్వహించిన మహానాడు కార్యక్రమంలో కూడా పూల నాగరాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీసీసీ బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, ద్విసభ్య కమిటీ సభ్యుడు ఆలం నరస నాయుడు, క్లస్టర్, కన్వీనర్లు, టిడిపి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూల నాగరాజు మాట్లాడుతూ, మహానాడు కేవలం పార్టీ కార్యక్రమం మాత్రమే కాదని, ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధికి మార్గదర్శకంగా నిలిచే వేదిక అని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో రెండవ రోజు ప్రవేశపెట్టిన ప్రతిపాదనలు రాష్ట్ర భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసే విధంగా ఉన్నాయని తెలిపారు. రాష్ట్రంలో వ్యవసాయాభివృద్ధి, మహిళా సాధికారత, యువతకు ఉపాధి అవకాశాలు, సాంకేతికత ఆధారిత పాలన, పారిశ్రామిక ప్రగతి, సామాజిక న్యాయం, గ్రామీణాభివృద్ధి, విద్యా మరియు వైద్య రంగాల బలోపేతం, పేద మరియు మధ్యతరగతి కుటుంబాల సంక్షేమం వంటి అంశాలపై మహానాడులో చర్చించి ప్రతిపాదనలు ఆమోదించారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమం, సుస్థిర పాలన లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ ముందుకు సాగుతుందని, పార్టీ కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లి మహానాడు సందేశాన్ని తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

## ఎన్టీఆర్ ఆశయాల సాధనకు తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉంది: జిల్లా అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు





**అనంతపురం, కదిలించే వార్త, మే 28 :**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి 103వ జయంతి సందర్భంగా అనంతపురం నగరంలో ఘనంగా నివాళి కార్యక్రమాలు నిర్వహించారు. నగరంలోని జడ్పీ కార్యాలయం, ఆర్ట్స్ కాలేజ్ సమీపంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహాలకు, అలాగే జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు మాట్లాడుతూ, బడుగు, బలహీన వర్గాలకు రాజకీయ ప్రాధాన్యం కల్పించి, సామాన్యుడిని అధికార కేంద్రానికి చేర్చిన మహోన్నత నాయకుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. ఎన్టీఆర్ ఆశయాల వల్లనే ఎంతో మంది సామాన్యులకు రాజకీయంగా గుర్తింపు, పదవులు లభించాయని అన్నారు. పేదవాడికి కూడు, గూడు, గుడ్డ అందాలనే మహత్తర సంకల్పంతో ఎన్టీఆర్ పాలన సాగించారని గుర్తు చేశారు. అదే అభివృద్ధి, సంక్షేమ మార్గంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ఆ దిశగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ కూడా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని తెలిపారు. ఎన్టీఆర్ చూపిన సిద్ధాంతాలు, విలువలు, ప్రజాసేవా స్ఫూర్తి ఎక్కడా తగ్గకుండా తెలుగుదేశం పార్టీ పనిచేస్తుందని, ఆయన ఆశయాల సాధనకే పార్టీ కట్టుబడి ఉందని పూల నాగరాజు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఎన్టీఆర్‌కు ఘన నివాళులు అర్పించారు.


## తాడిపత్రిలో జై తెలుగుదేశం నినాదాలతో మార్మోగిన మహానాడు వేదిక

## శ్రీ మహర్షి వాల్మీకి సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు బుల్లెట్ లింగమయ్య





**తాడపత్రి, కదిలించే వార్త, మే 28 :** తాడపత్రి నియోజకవర్గంలో జెసి ప్రభాకర్ రెడ్డి మరియు ఎమ్మెల్యే అస్మిత్ రెడ్డిఆధ్వర్యంలో మహానాడు 2026 వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో తాడిపత్రి పట్టణంలో పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన సభకు హాజరుకాగా, కార్యకర్తలు “జై తెలుగుదేశం -- జై చంద్రబాబు” నినాదాలతో సభ ప్రాంగణాన్ని మార్మోగించారు.తెలుగుదేశం శ్రీ మహర్షి సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు బుల్లెట్ లింగమయ్య సమక్షంలో వేదికపైకి వచ్చిన ఈ కార్యక్రమంలో శ్రీ మహర్షి వాల్మీకి సేవాదళ్ ఉపాధ్యక్షుడు బోడాయి పల్లి ఆది రైతు సంఘం నాయకుడు నారాయణరెడ్డి, ఎస్సీ-ఎస్టీ నాయకుడు గంగరాజు, ఎమ్మార్పీఎస్ నాయకుడు సాయికుమార్, రైతు సంఘం నాయకుడు నీలకంఠ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకుడు జూటూరు వెంకటరాముడు, బొందలదిన్నెకు చెందిన వాల్మీకి కిట్టా తదితరులు పాల్గొని తమ మద్దతు తెలిపారు.నా తెలుగుదేశం, నాబాధ్యతమహానాడు2026జైతెలుగుదేశం అన్నారు.




# 44వ మహానాడు ఒక సంచలనం.. ఎమ్మెల్యే దగ్గుపాటి

### - 2వ రోజు అర్బన్ లో ఉత్సాహంగా సాగిన మహానాడు

### - వర్చువల్ విధానంలో మహానాడుకు 16లక్షల మందికి పైగా హాజరయ్యారు

### - ఇది అధినేత చంద్రబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ ఘనత

### - లోకేష్ నాయకత్వంలో రెట్టింపు ఉత్సాహంతో పని చేస్తామన్న దగ్గుపాటి







**అనంతపురం, కదిలించే వార్త, మే 28 :**

దేశ చరిత్రలోనే తెలుగుదేశం పార్టీ నిర్వహించిన 44వ మహానాడు ఒక సంచలనంగా నిలిచిందని.. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. 2వ రోజు అర్బన్ నియోజకవర్గంలో ఉత్సాహంగా సాగింది. 12క్లస్టర్ పరిధిలో ఎక్కడిక్కడ శ్రేణులు భారీగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి 1, 6, 7, 8, 9,10, 11, 12 క్లస్టర్లలో జరిగిన మహానాడులో స్వయంగా పాల్గొన్నారు. అన్ని చోట్ల ఎన్టీఆర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి వేడుకలు చేసుకున్నారు. ప్రతి చోట ఎన్టీఆర్ ను కీర్తిస్తూ సాగే పాటలు మారుమ్రోగాయి. మహానాడు సందర్భంగా ఎమెల్యే దగ్గుపాటి పార్టీ శ్రేణులకు రానున్న ఏడాదిలో చేపట్టబోయే కార్యక్రమాల గురించి దిశానిర్దేశ్యం చేశారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని డివిజన్లు, పంచాయతీల్లో గెలిచి చూపిద్దామన్నారు. ప్రధాని మంత్రి మోదీ పిలుపు మేరకు వర్చువల్ విధానంలో మహానాడు నిర్వహించాలన్నప్పుడు ఇది సాధ్యమవుతుందా అని చాలా మంది ఆలోచించారన్నారు. కానీ అసాధ్యాన్ని సుసాధ్యం చేయగల నాయకుడు అధినేత చంద్రబాబు అని అన్నారు. రెండు రోజుల్లో ఏకంగా 16లక్షల మందికి పైగా రికార్డ్ సృష్టించారన్నారు. ఇది ఒక చరిత్రగా నిలిచిపోతుందన్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో కూడా రెండు రోజుల పాటు కార్యకర్తలంతా ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారన్నారు. పార్టీలో ఎప్పటికప్పుడు తీసుకొచ్చే సంస్కరణలను మనం ఆచారించాలన్నారు. అప్పట్లో కాంగ్రెస్ పార్టీ చేతుల్లో ఉన్న రాష్ట్రాన్ని కాపాడింది ఎన్టీఆర్ అయితే.. వైసీపీ కబంద హస్తాల్లో నాశనమవుతున్న రాష్ట్రాన్ని కాపాడింది ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ అన్నారు. అధికారంలోకి వచ్చాక రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తూ.. పెద్ద ఎత్తున పెట్టుబడులు తీసుకొస్తున్నారన్నారు. నారా లోకేష్ తండ్రికి తగ్గ తనయుడిగా ఇటు మంత్రిగా రాణిస్తూ.. పార్టీలో వర్కింగ్ ప్రెసిడెంట్ గా కీలకమైన బాధ్యతలను చూస్తున్నారన్నారు. మహిళలకు కేంద్రం ఇచ్చినా ఇవ్వకున్నా 33 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పడం నారా లోకేష్ మహిళలకు ఇచ్చే గౌరవాన్ని తెలియజేస్తోందన్నారు. కార్యకర్తలకు, నాయకులకు మనోధైర్యంగా ఇప్పుడు నారా లోకేష్ ఉన్నారన్నారు. లోకేష్ నాయకత్వంలో రెట్టింపు ఉత్సాహంతో మనమంతా పని చేద్దామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పిలుపునిచ్చారు.

